

ప్రజా వాయిస్

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 02 | సంచిక:109 | ఎడిటర్: మేనం శ్యామ్ | సోమవారం 09-11-2026 | పేజీలు: 10

సిరా చుక్క

దీపావళి"దివ్వె"ల వెలుగుల దీపావళి
దీపంతల వెలిగించు "కాంతల"
దివ్యకాంతుల దీపావళి.
"భామ" తెచ్చిన పండుగ
భామలు"మెచ్చిన పండుగ
నరకాసూరుని నరికి చంపిన
పండుగ దీపావళి.
ఒక్క నరకుడు చస్తేనే
ఇంత పెద్ద పండుగైతే !
అడుగడుగున అమాయకులహింసించే
నరకాసురులుపల్లె పట్నం తేడా లేక
రౌడీలు గూండాల రూపంలో
కొన్నిచోట్ల..."నాయకుల" అవతారంలో
"పాలకులు".పరిపాలించే "నాయకులు".
ఈ నరకాసూరుల "సంత""అంత"మైతె !
"ఇంకెంత పెద్ద పండగొచ్చు"నో !
నరకంలకులు అంతమైతె"భూ"లోకం
మరో "నాకము" ఆమవాస్య
ఆకాశంలో చీకట్లు
అవని పై "ఆమనుల" ఇక్కట్లు
ఒంటరైతె భయం కుంపట్లు
ఇంకా ఎన్నాల్లు ?
భయంతో బ్రతుకు పాట్లు.
సత్యభామ చూపించిన మార్గం
ప్రతి "స్త్రీ" పాటించిన స్వర్గం.
"తెగింపు లేక సాదించిన దేమి"
సతులంత "సత్యభామ"లైతే
నరకాసూరులంత
"నరకం"లో ఉందురు
"ఈ" భరత ఖండం"
నుమరో స్వర్గమందురు.

మీ .... రాజి రెడ్డి శీలం, ఇనుగుర్తి

దీపాల ధగధగలు.. దేశమంతా వెలుగుల జాతర

- టపాసుల మోత.. బాణసంచా మెరుపులు
- విద్యుత్ దీపాల కాంతులతో అంబరాన్నంటిన దీపావళి సంబరాలు





ప్రజా వాయిస్ – ప్రత్యేక కథనం: దేశవ్యాప్తంగా దీపావళి పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. పల్లె నుంచి పట్నం వరకు ఎటు చూసినా దీపాల వెలుగులు, విద్యుత్ దీపాల అలంకరణలు, బాణసంచా మెరుపులతో పండుగ శోభ ఉట్టిపడింది. చీకటిని పారద్రోలి వెలుగులు నింపే దీపావళి పర్వదినాన్ని ప్రజలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.ఉదయం నుంచే ఇళ్లను శుభ్రం చేసి అందంగా అలంకరించిన ప్రజలు.. సాయంత్రం వేళ ఇంటి ముంగిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి ప్రమిదల్లో దీపాలు వెలిగించారు. గడపలు, బాల్కనీలు, భవనాలు విద్యుత్ దీపాల కాంతులతో ధగధగలాడాయి. ప్రధాన నగరాల్లోని కూడళ్లు, వాణిజ్య సముదాయాలు ప్రత్యేక విద్యుత్ అలంకరణలతో కనువిందు చేశాయి. ఆలయాలు సైతం దీపాలంకరణలతో భక్తులను ఆకట్టుకున్నాయి.

ఆకాశంలో బాణసంచా వెలుగుల హరివిల్లు..

సాయంత్రం చీకట్లు కమ్ముకోగానే టపాసుల సందడి మొదలైంది. బాణసంచా పేలుళ్లతో వీధులు మార్మోగగా.. ఆకాశంలోకి ఎగసిన రాకెట్లు, రంగురంగుల బాణసంచా వెలుగులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిచ్చుబుడ్లు, మతాబులు, భూచక్రాలు కాలుస్తూ చిన్నారులు కేరింతలు కొట్టారు. యువత సైతం ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఒక్కసారిగా ఆకాశమంతా రంగురంగుల వెలుగులతో మెరిసిపోవడంతో పండుగ వాతావరణం మరింత సందడిగా మారింది.

ఆత్మీయతల మధ్య ఆనందాల పండుగ..

కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి దీపాలు వెలిగిస్తూ, మిఠాయిలు పంచుకుంటూ పండుగ ఆనందాలను పంచుకున్నారు. కొత్త దుస్తులు ధరించిన చిన్నారులు పెద్దల ఆశీర్వాదాలు తీసుకున్నారు. బంధువులు, స్నేహితులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆత్మీయతను చాటుకున్నారు. ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం దూర ప్రాంతాల్లో ఉన్నవారు సైతం స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులతో పండుగను జరుపుకోవడంతో ఇళ్లన్నీ సందడిగా మారాయి.

మార్కెట్లలో కొనుగోళ్ల సందడి..

దీపావళి సందర్భంగా పండుగకు ముందు నుంచే మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. పూలు, పండ్లు, మిఠాయిలు, పూజా సామగ్రి, కొత్త దుస్తులు, బాణసంచా దుకాణాల వద్ద రద్దీ కనిపించింది. వ్యాపార, వాణిజ్య కేంద్రాలు ప్రత్యేక అలంకరణలతో ఆకట్టుకున్నాయి. పండుగ కొనుగోళ్లతో వ్యాపారులు సైతం ఉత్సాహంగా కనిపించారు.

సంబరాల వేళ భద్రత మరవొద్దు..

మరోవైపు టపాసులు కాల్చే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. చిన్నారులు పెద్దల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలని, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలకు దూరంగా టపాసులు పేల్చాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పర్యావరణానికి హాని కలగకుండా శబ్ద, వాయు కాలుష్యాన్ని తగ్గించేలా బాధ్యతాయుతంగా పండుగ జరుపుకోవాలని కోరారు.మొత్తంగా దీపాల కాంతులు, బాణసంచా మెరుపులు, కుటుంబ సభ్యుల ఆత్మీయ పలకరింపులు, చిన్నారుల కేరింతలతో దేశమంతా దీపావళి శోభ సంతరించుకుంది. వెలుగుల పండుగ ప్రజల జీవితాల్లో సంతోషం, సౌభాగ్యం, సరికొత్త ఆశలు నింపుతూ ఆనందోత్సాహాల మధ్య సాగింది.

ఇరాన్‌పై పోరు ముగియలేదు

2 లో

- ఇజ్రాయెల్ రక్షణ మంత్రి సంచలన హెచ్చరిక!
- అణ్వాయుధాల తయారీకి ఇరాన్ మళ్లీ ప్రయత్నిస్తోందని ఆరోపణ
- దాడులు కొనసాగించే అంశంపై ఇజ్రాయెల్ కీలక సంకేతాలు



హైదరాబాద్‌లో వరుస అగ్నిప్రమాదాలు

- మూడు ప్రాంతాల్లో భారీగా ఎగిసిపడిన మంటలు
- మైలార్‌దేవ్‌పల్లిలో స్క్రాప్ గోదాంలో అగ్నిప్రమాదం
- పక్కనే ఉన్న ఫ్లైవుడ్ దుకాణాలకు వ్యాపించిన మంటలు
- సికింద్రాబాద్ బండిమెట్‌లో మెడికల్ షాపులో అగ్నికీలలు
- ఓల్డ్ బోయిన్‌పల్లి విమానాశ్రయ ప్రాంతంలోని మెడికల్ గోదాంలోనూ ప్రమాదం
- మంటలను అదుపు చేసేందుకు రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది



ప్రజా వాయిస్,హైదరాబాద్.హైదరాబాద్ నగరంలో ఆదివారం వరుస అగ్నిప్రమాదాలు కలకలం రేపాయి. మైలార్‌దేవ్‌పల్లి, సికింద్రాబాద్ బండిమెట్, ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతాల్లో వేర్వేరు చోట్ల అగ్నిప్రమాదాలు చోటుచేసుకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్క్రాప్ గోదాం, మెడికల్ దుకాణం, మెడికల్ గోదాంలో మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు.

మైలార్‌దేవ్‌పల్లిలో స్క్రాప్ గోదాంలో భారీ మంటలు

మైలార్‌దేవ్‌పల్లి పారిశ్రామిక ప్రాంతంలోని స్క్రాప్ గోదాంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాంలో ఉన్న ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాల కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. పక్కనే ఉన్న ఫ్లైవుడ్ దుకాణాలకు కూడా మంటలు అంటుకోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దట్టమైన పొగ పరిసర ప్రాంతాలను కమ్మేసింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మూడు అగ్నిమాపక వాహనాలతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. పోలీసులు కూడా అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు, ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

బండిమెట్‌లో బాలాజీ మెడికల్ షాపులో అగ్నిప్రమాదం

సికింద్రాబాద్ బండిమెట్ ప్రాంతంలో బాలాజీ మెడికల్ షాపులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు. మంటలు ఎలా చెలరేగాయి? ఎంతమేర ఆస్తి నష్టం వాటిల్లింది?

మిగతా 2లో

చనిపోయిన తేదీనే మార్చేశారు

2 లో

- కొడుకుకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించారు!
- రిటైర్ అయిన ఉద్యోగిని విధుల్లో ఉండగానే మరణించినట్లు నకిలీ రికార్డులు
- ఆధార్ చిరునామా మార్పు నుంచి డెత్ సర్టిఫికెట్ తయారీ వరకు పక్కా స్కెచ్!
- 14 మంది అరెస్ట్.. ఇద్దరు పరారీలో.
- రూ.13 లక్షలకు ఒప్పందం
- రూ.5 లక్షల నగదు సహా కంప్యూటర్, ప్రింటర్, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం.
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్.



బస్తర్‌లో జవాన్లతో కలిసి దీపావళి జరుపుకున్న ప్రధాని మోదీ

- దేశ అంతర్గత భద్రత బలంగా ఉంటే.. బయటి శత్రువులు ఏమీ చేయలేరు
- అంతర్గత శత్రువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- దేశ భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదు
- ప్రధాని మోదీ



ప్రజా వాయిస్,ఛత్తీస్‌గఢ్: దేశ సరిహద్దులను కాపాడుతూ నిరంతరం విధులు నిర్వహిస్తున్న సైనికులు, భద్రతా బలగాల మధ్య ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో పర్యటించిన ఆయన జవాన్లతో కలిసి పండుగను జరుపుకొని వారికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. జవాన్లతో ముచ్చటిస్తూ వారి సేవలు, త్యాగాలను కొనియాడారు.

అంతర్గత భద్రత బలహీనపడితే బయటి శత్రువులకు అవకాశం..

దేశ భద్రతకు అంతర్గత భద్రత ఎంతో కీలకమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశ అంతర్గత భద్రత పటిష్టంగా ఉంటే బయటి శత్రువులు దేశానికి పెద్దగా హాని చేయలేరని స్పష్టం చేశారు. అదే అంతర్గత భద్రత బలహీనపడితే బయటి శత్రువులు కూడా తలెత్తే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. అందువల్ల దేశంలోని అంతర్గత శత్రువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని భద్రతా బలగాలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మావోయిస్టు సమస్యపై కూడా ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. సాయుధ మావోయిస్టుల ప్రభావం తగ్గినప్పటికీ ముప్పు పూర్తిగా తొలగిపోలేదన్నారు. సంస్థలు, రాజకీయ పార్టీలు సహా వివిధ రంగాల్లోకి చొరబడి రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొడుతున్న భావజాల మావోయిస్టులను గుర్తించి ఓడించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

మావోయిస్టు ప్రభావం నుంచి అభివృద్ధి వైపు బస్తర్..

ఒకప్పుడు మావోయిస్టుల హింసతో

మిగతా 2లో

పేదింటి ముంగిట దీపావళి వెలుగులు

2 లో

- లబ్ధిదారుల కుటుంబంతో కలిసి పండుగ సంబరాలు!
- ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు
- ప్రజలతో మమేకమైన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే వీరపల్లి శంకరయ్య



భాగ్యలక్ష్మి అమ్మవారి సన్నిధిలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా

- దీపావళి వేళ ప్రత్యేక పూజలు
- లోకకళ్యాణం కోసం ప్రార్థనలు
- స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలి
- పర్యావరణహితంగా పండుగ జరుపుకోవాలని పిలుపు



ప్రజా వాయిస్,హైదరాబాద్: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలో ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, లోకకళ్యాణం కోసం ప్రార్థించారు.అనంతరం గవర్నర్ మాట్లాడుతూ ప్రజలందరూ స్వదేశీ వస్తువులను ప్రోత్సహిస్తూ దీపావళి పండుగను జరుపుకోవాలని సూచించారు. సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలవాలని, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని సురక్షితంగా పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



పేదింటి ముంగిట దీపావళి వెలుగులు

షాద్‌నగర్, ప్రజా వాయిస్.పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతోందని నాయకులు పేర్కొన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రజలతో మమేకమవుతూ, వారి సంతోషాల్లో భాగస్వాములయ్యే లక్ష్యంతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.టీపీసీసీ పిలుపులో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని పొత్తూరు తండాలో ఇందిరమ్మ ఇల్లు పొందిన లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే వీరపల్లి శంకరయ్య పాల్గొన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద, అర్హులైన కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇంటిలోనే దీపావళి వేడుకలు నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పండుగ ఆనందాన్ని లబ్ధిదారుల కుటుంబాలతో పంచుకోవడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నంగా ఈ కార్యక్రమం నిలిచింది.ఇందిరమ్మ ఇంటి ముంగిట ప్రజాప్రతినిధులు పండుగ వేడుకల్లో పాల్గొనడం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందాలనే సంకల్పాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

దీపావళి వెలుగులు... కాలుష్య చీకట్లు!

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగల్లో దీపావళి ఒకటి
. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారు
. దీపాల వెలుగులతో ఇళ్లను అలంకరించడం, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడం, కొత్త ఆశలతో జీవితాన్ని ప్రారంభించడం దీపావళి ప్రత్యేకత.

అయితే మారుతున్న కాలంతో పాటు పండుగల నిర్వహణలోనూ అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఆనందం కోసం జరుపుకునే పండుగలు పర్యావరణానికి హాని కలిగించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా దీపావళి సందర్భంగా టపాసుల వినియోగం పెరగడం, గాలి, శబ్ద కాలుష్యం తీవ్రతరం కావడం ఆందోళన కలిగించే అంశంగా మారింది.

పండుగ ఆనందం... పర్యావరణానికి సవాలు

దీపావళి వచ్చిందంటే చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిలో ఉత్సాహం కనిపిస్తుంది. మార్కెట్లు సందడిగా మారుతాయి. ఇళ్లన్నీ దీపాలతో అలంకరించబడతాయి. టపాసుల విక్రయాలు భారీగా జరుగుతాయి. అయితే ఈ ఆనందాల వెనుక దాగి ఉన్న పర్యావరణ సమస్యలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంది.టపాసులు పేల్చడం వల్ల వాతావరణంలోకి వివిధ రకాల కాలుష్య కారకాలు విడుదలవుతాయి. ఇవి గాలి నాణ్యతను ప్రభావితం చేస్తాయి. ఇప్పటికే వాహనాల పొగ, పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాలు, నిర్మాణ పనుల వల్ల పెరుగుతున్న దుమ్ము ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వీటికి దీపావళి కాలుష్యం తోడైతే పరిస్థితి మరింత తీవ్రంగా మారుతుంది.పండుగ ముగిసిన తర్వాత రోడ్లపై పేరుకుపోయే టపాసుల వ్యర్థాలు, కాగితాలు, ప్లాస్టిక్ పదార్థాలు నగరాల పరిశుభ్రతకు సవాలుగా నిలుస్తాయి. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

గాలి కాలుష్యం... ఆరోగ్యానికి ముప్పు

గాలి కాలుష్యం అనేది కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాదు. ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన తీవ్రమైన సమస్య. కాలుష్యంతో కూడిన గాలిని పీల్చడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, దగ్గు, గొంతు మంట, కళ్లలో మంట వంటి సమస్యలు ఎదురవుతాయి. ముఖ్యంగా ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడే వారు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, అనారోగ్య సమస్యలతో బాధపడే వారిపై కాలుష్య ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. పండుగ సందర్భంగా కొద్దిసేపు మాత్రమే టపాసులు పేల్చినా, వాటి వల్ల వెలువడే కాలుష్యం పరిసరాల్లో కొంతకాలం ఉండవచ్చు.అందువల్ల పండుగను జరుపుకునే సమయంలో ఇతరుల ఆరోగ్యం గురించి కూడా ఆలోచించాలి. మన ఆనందం ఇతరులకు ఇబ్బందిగా మారకూడదు.ఓజోన్ పొరను కాపాడుకోవడం మన బాధ్యతభూమిపై జీవరాశుల మనుగడకు ఓజోన్ పొర ఎంతో ముఖ్యమైనది. భూమి వాతావరణంలోని స్ట్రాటోస్ఫియర్‌లో ఉండే ఈ పొర సూర్యుడి నుంచి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాలను ఎక్కువగా శోషిస్తుంది. ఈ కిరణాల నుంచి మనుషులు, జంతువులు, మొక్కలకు రక్షణ కల్పించడంలో ఓజోన్ పొర కీలక పాత్ర పోషిస్తుంది.

పర్యావరణాన్ని కాపాడటం అంటే కేవలం చెట్లను నాటడం మాత్రమే కాదు.

ప్రకృతిలోని ప్రతి వ్యవస్థను అర్థం చేసుకొని, వాటి పరిరక్షణకు కృషి చేయడం కూడా మన బాధ్యత.వాతావరణ మార్పులు... భవిష్యత్తుకు హెచ్చరికప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం విధానాల్లో మార్పులు, వరదలు, కరువులు, అడవుల్లో అగ్నిప్రమాదాలు వంటి సమస్యలు పెరుగుతున్నాయి. వీటికి ప్రధాన కారణాల్లో గ్రీన్‌హౌస్ వాయువుల విడుదల కూడా ఒకటి.మానవ కార్యకలాపాల వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది. అడవుల నరికివేత, పరిశ్రమల కాలుష్యం, అధిక ఇంధన వినియోగం, ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. చిన్న చిన్న మార్పులు కూడా పెద్ద ఫలితాలను అందించగలవు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం, ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వడం, చెట్లను నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలు పర్యావరణానికి మేలు చేస్తాయి.యువతే దేశ భవిష్యత్తు... యువతే మార్గదర్శకులుదేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమైనది. నేటి యువత రేపటి నాయకులు, శాస్త్రవేత్తలు, అధికారులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు. సమాజంలో మార్పు తీసుకురాగల శక్తి యువతలో ఉంది.పర్యావరణ పరిరక్షణలో యువత ముందుండాలి. సామాజిక మాధ్యమాలను ఉపయోగించి కాలుష్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. పర్యావరణహిత పండుగలను ప్రోత్సహించాలి. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహించాలి. యువత కేవలం ప్రభుత్వ చర్యల కోసం ఎదురుచూడకుండా, వ్యక్తిగత స్థాయిలో కూడా మార్పు తీసుకురావాలి.

ప్రభుత్వ చర్యలు... ప్రజల భాగస్వామ్యం

పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వాల పాత్ర ఎంతో ముఖ్యమైనది. కాలుష్య నియంత్రణకు కఠినమైన నిబంధనలు అమలు చేయాలి. పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించాలి. పర్యావరణహిత ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించాలి.నగరాల్లో గాలి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలి. ప్రజలకు కాలుష్య స్థాయిలపై సమాచారం అందించాలి. పాఠశాలలు, కళాశాలల్లో పర్యావరణ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి.అయితే ప్రభుత్వాలు మాత్రమే పర్యావరణాన్ని కాపాడలేవు. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఈ లక్ష్యం సాధ్యం కాదు. ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించాలి. పర్యావరణానికి హాని కలిగించే అలవాట్లను మార్చుకోవాలి.పండుగల సమయంలో టపాసుల వినియోగాన్ని తగ్గించడం, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడం, వ్యర్థాలను సరైన విధంగా పారవేయడం వంటి చర్యలు ప్రతి ఒక్కరూ పాటించాలి.పర్యావరణహిత దీపావళి... కాలానికి అవసరందీపావళిని ఆనందంగా జరుపుకోవడానికి టపాసులే అవసరం లేదు. సంప్రదాయ దీపాలు వెలిగించడం, కుటుంబ సభ్యులతో సమయం గడపడం, అవసరమైన వారికి సహాయం చేయడం, పేదలకు బట్టలు లేదా ఆహారం అందించడం వంటి కార్యక్రమాలు కూడా పండుగ ఆనందాన్ని పెంచుతాయి.

హైదరాబాద్‌లో వరుస అగ్నిప్రమాదాలు

మొదటి పేజీ తరువాయి

అనే వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

ఓల్డ్ బోయిన్‌పల్లి విమానాశ్రయ ప్రాంతంలో
మెడికల్ గోదాంలో మంటలు

సికింద్రాబాద్ పరిధిలోని ఓల్డ్ బోయిన్‌పల్లి విమానాశ్రయ ప్రాంతంలో మరో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అక్కడి మెడికల్ గోదాంలో మంటలు చెలరేగి మూడో అంతస్తులో భారీగా ఎగిసిపడ్డాయి. మంటలు, పొగ తీవ్రంగా వ్యాపించడంతో స్థానికంగా కలకలం రేగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలు, నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.



వరుస ప్రమాదాలతో నగరంలో కలకలం

ఒకే రోజు నగరంలోని మూడు ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా గోదాంలు, దుకాణాల్లో మంటలు చెలరేగడంతో అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అగ్నిమాపక సిబ్బందికి సహకరించాలని సూచిస్తున్నారు.

బస్తర్‌లో జవాన్లతో కలిసి దీపావళి జరుపుకున్న ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

అట్టుడికిన బస్తర్ ప్రాంతం నేడు అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని మోదీ అన్నారు. మావోయిస్టుల కారణంగా గతంలో పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, రైల్వే మార్గాలు, పరిశ్రమల అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడ్డాయని గుర్తుచేశారు. ప్రస్తుతం అక్కడి పిల్లలు తుపాకులు పట్టకుండా క్రీడల వైపు అడుగులు వేస్తున్నారని, బస్తర్ ఒలింపిక్స్ ఇందుకు నిదర్శనమని తెలిపారు.ప్ర

జవాన్ల త్యాగాలకు దేశం రుణపడి ఉంది..

దేశ అంతర్గత భద్రత కోసం సీఆర్‌పీఎఫ్, కోబ్రా, సరిహద్దు భద్రతా దళాలు, ఐటీబీపీ, రాష్ట్ర పోలీసు బలగాలు, ప్రత్యేక కమాండోలు చేస్తున్న సేవలను ప్రధాని కొనియాడారు. 140 కోట్ల మంది భారతీయుల తరఫున జవాన్ల త్యాగాలకు కృతజ్ఞతలు తెలిపేందుకే తాను బస్తర్‌కు వచ్చానన్నారు. గత ఏడాది విధి నిర్వహణలో ఒక్క సీఆర్‌పీఎఫ్ జవాను కూడా ప్రాణాలు కోల్పోకపోవడం 47 ఏళ్ల తర్వాత తొలిసారి సాధించిన విజయమని పేర్కొన్నారు.దేశం కోసం కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందితో దీపావళి జరుపుకోవడం తనకు ఎంతో ప్రత్యేకమని మోదీ అన్నారు. జవాన్ల ధైర్యసాహసాలు, అంకిత భావం, త్యాగాల వల్లే దేశంలో శాంతిభద్రతలు బలోపేతం అవుతున్నాయని ప్రశంసించారు.మొత్తంగా బస్తర్ పర్యటనలో జవాన్లతో దీపావళి జరుపుకున్న ప్రధాని మోదీ.. దేశ అంతర్గత భద్రత, మావోయిస్టు సమస్య, జవాన్ల త్యాగాలు, బస్తర్ అభివృద్ధిపై కీలక సందేశాన్ని ఇచ్చారు.



చనిపోయిన తేదీనే మార్చేశారు

చివరకు ఈ తప్పుడు పత్రాల ఆధారంగా మృతుడి కుమారుడు చామకూరి రాజుకు దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించారు. ఒక ఉద్యోగం కోసం ప్రభుత్వ రికార్డులనే తారుమారు చేసిన వ్యవహారం అధికార వర్గాల్లో కలకలం రేపుతోంది.

మున్సిపల్ నుంచి
వైద్య ఆరోగ్య శాఖ వరకు..

ఈ కేసులో మున్సిపల్ వార్డు ఆఫీసర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మీ సేవా నిర్వాహకుడు, వైద్య ఆరోగ్య శాఖలోని మెడికల్ ఆఫీసర్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఆఫీస్ సూపరింటెండెంట్ తదితరుల పాత్రను పోలీసులు గుర్తించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు సమర్పించే పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాల్సిన బాధ్యత కలిగిన వారే ఇలాంటి అక్రమాలకు సహకరించారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

14 మంది అరెస్ట్ ..
రూ.5 లక్షలు స్వాధీనం


నల్లగొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు నవంబర్ 4న నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో డీఎస్పీ కె. శివరామిరెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాలు దర్యాప్తు చేపట్టాయి.ఈ కేసులో మొత్తం 16 మందిని నిందితులుగా గుర్తించగా, 14 మంది అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు:

రూ.5 లక్షల నగదుఒక కంప్యూటర్ఒక ప్రింటర్12 సెల్‌ఫోన్లుమృతుడు వెంకటేశ్వర్లు ఫొటో

కుటుంబ పెద్దను కోల్పోయిన ఉద్యోగి

కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కారుణ్య నియామకాలను అమలు చేస్తోంది. అలాంటి సంక్షేమ విధానాన్ని కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రావడం ఆందోళనకరం. ఉద్యోగం కోసం అర్హతలు సాధించి ఎదురుచూస్తున్న నిరుద్యోగుల ఆశలపై ఇలాంటి అక్రమాలు నీళ్లు చల్లినట్లే.నకిలీ పత్రాల తయారీ నుంచి ఉద్యోగ నియామకం వరకు జరిగిన ఈ వ్యవహారంలో ప్రతి దశను సమగ్రంగా పరిశీలించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ రికార్డుల విశ్వసనీయతను కాపాడటంతో పాటు, కారుణ్య నియామక వ్యవస్థలో పారదర్శకతను మరింత పటిష్టం చేయాల్సిన అవసరాన్ని ఈ ఘటన గుర్తుచేస్తోంది.చట్టాన్ని కాపాడాల్సిన వ్యవస్థలోనే కొందరు వ్యక్తులు నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలు రావడం విస్మయకరం. నకిలీ మరణ ధ్రువీకరణతో మొదలైన ఈ మోసం.. ప్రభుత్వ ఉద్యోగం వరకు చేరడం పాలనా వ్యవస్థలో తనిఖీలు, పర్యవేక్షణ ఎంత కీలకమో స్పష్టం చేస్తోంది.



ఇరాన్‌పై పోరు ముగియలేదు

ప్రజా వాయిస్ డెస్క్, హైదరాబాద్.ఇరాన్‌తో ఇజ్రాయెల్ పోరు ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. ఇరాన్‌పై తమ సైనిక పోరాటం ఇంకా పూర్తికాలేదని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ స్పష్టం చేయడం అంతర్జాతీయంగా మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యాన్ని తిరిగి పెంపొందించుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై ఇజ్రాయెల్ తదుపరి వ్యూహం ఎలా ఉండబోతోందన్న ఉత్కంఠ నెలకొంది.

నెతన్యాహుపై రాజకీయ ఒత్తిడి

మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ రాజకీయంగా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అక్టోబర్ 27న జరిగిన ఎన్నికల్లో ఆయన వర్గానికి ఎదురుదెబ్బ తగలడంతో ప్రత్యర్థి గాడి ఐసెన్‌కోట్ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య ఇరాన్‌పై మరోసారి సైనిక చర్యలకు దిగే అంశం ఇజ్రాయెల్ రాజకీయాల్లోనూ చర్చకు దారితీస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు కూడా తదుపరి పరిణామాల్లో కీలకంగా మారనుంది.

హెజ్‌బొల్లాకు కూడా హెచ్చరిక

ఇరాన్‌కు మద్దతుగా లెబనాన్‌కు చెందిన హెజ్‌బొల్లా సంస్థ యుద్ధంలోకి దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాట్జ్ హెచ్చరించారు. గాజా, లెబనాన్, సిరియాలోని భద్రతా ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ సైన్యం వెనక్కి తగ్గబోదని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ అన్ని పరిస్థితులనూ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు.

మరోసారి యుద్ధ మేఘాలు

ఇరాన్ అణు కార్యక్రమం, అమెరికా వైఖరి, ఇజ్రాయెల్ అంతర్గత రాజకీయ పరిణామాలు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి. నవంబర్ 9న చీకటి ఎక్కువగా ఉండే సమయంలో దాడులకు సంబంధించి ట్రంప్‌తో చర్చలు జరిగినట్లు వస్తున్న సమాచారం స్వతంత్రంగా ధ్రువీకరించబడలేదు. దీంతో ఈ తేదీన దాడులు జరుగుతాయని ఇప్పుడే నిర్ధారించలేం.మొత్తంగా ఇజ్రాయెల్ రక్షణ మంత్రి తాజా ప్రకటనలు చూస్తుంటే ఇరాన్‌తో సంఘర్షణకు తెరపడలేదని, మరోసారి సైనిక ఘర్షణలు తలెత్తే అవకాశాలను కొట్టిపారేయలేమని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

దీపావళి టపాసుల మాటున వసూళ్ల మంటలు..!

- **అనుమతుల పేరుతో ఒక్కో దుకాణం నుంచి రూ.7 వేల వసూళ్ల ఆరోపణలు**
- **ప్రభుత్వ రుసుమెంత..? వసూళ్లు చేస్తున్నదెవరు..?**
- **భద్రతా నిబంధనల అమలుపై ప్రశ్నలు**
- **ఉన్నతాధికారులు విచారణ జరపాలనే డిమాండ్**

ప్రజా వాయిస్ ప్రత్యేక కథనం: దీపావళి పండుగ వేళ బాణసంచా వ్యాపారం మాటున వసూళ్ల వ్యవహారం తెరపైకి వచ్చింది. టపాసుల దుకాణాలకు అనుమతుల పేరుతో అగ్నిమాపక శాఖ అధికారులు ఒక్కో దుకాణం నుంచి రూ.7 వేల చొప్పున వసూలు చేస్తున్నారనే ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. పండుగ సీజన్‌ను ఆసరాగా చేసుకుని వ్యాపారుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈ మొత్తాన్ని వసూలు చేసేందుకు ప్రభుత్వ అనుమతి ఉందా..? అధికారిక రుసుము ఎంత..? వసూళ్లకు రసీదులు ఇస్తున్నారా..? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం కరువైంది.

నిబంధనలు కాగితాలకే పరిమితమా?

బాణసంచా విక్రయాలకు అనుమతులు మంజూరు చేసే



సమయంలో భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక ఏర్పాట్లు, దుకాణాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పరిశీలించాలి. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే క్షేత్రస్థాయిలో కొన్ని దుకాణాల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లు సక్రమంగా లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని చోట్ల అనుమతుల విషయంలోనూ నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తనిఖీలు ఎంతవరకు జరుగుతున్నాయన్నది ప్రశ్నార్థకంగా మారింది.

అధికారుల కనుసన్నల్లోనే అక్రమాలా?

నిబంధనలు ఉల్లంఘించే దుకాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా..? అనుమతుల జారీ నుంచి విక్రయాల పర్యవేక్షణ వరకు అధికారుల బాధ్యత ఎంతవరకు అమలవుతోంది..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భద్రతా ప్రమాణాలు పాటించని దుకాణాలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, వసూళ్ల వ్యవహారానికే ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు రావడం ఆ శాఖ పనితీరుపై చర్చకు దారితీస్తోంది. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

వసూళ్ల భారం చివరకు ప్రజలపైనేనా?

ఒక్కో దుకాణం నుంచి రూ.7 వేల చొప్పున వసూలు చేస్తున్నారనే ఆరోపణలు నిజమైతే, ఆ అదనపు భారం చివరకు వినియోగదారులపై పడే అవకాశం ఉంది. వ్యాపారులు తమపై పడిన ఖర్చులను టపాసుల ధరలకు జోడిస్తే సామాన్య ప్రజల జేబులకు చిల్లులు పడటం ఖాయం. ఇప్పటికే పండుగ ఖర్చులతో సతమతమవుతున్న ప్రజలకు బాణసంచా ధరల రూపంలో అదనపు భారం పడే పరిస్థితి ఏర్పడవచ్చు. వ్యాపారుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

రూ.7 వేల వసూళ్లకు ఆధారం ఏమిటి?

ఒక్కో దుకాణం నుంచి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రూ.7 వేల మొత్తానికి ప్రభుత్వ అనుమతి ఉందా..? అది అధికారిక రుసుమే అయితే సంబంధిత రసీదులు ఎందుకు ఇవ్వడం లేదు..? అనధికారిక వసూళ్లకు పాల్పడుతున్నట్లయితే బాధ్యులెవరు..? ఈ ప్రశ్నలకు అగ్నిమాపక శాఖ అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా బాణసంచా దుకాణాలకు మంజూరు చేసిన అనుమతులు, వసూలు చేస్తున్న రుసుములు, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

ఉన్నతాధికారులు స్పందించేదెప్పుడు?

దీపావళి పండుగ పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలకు తెరపడేదెప్పుడు..? నిబంధనలు ఉల్లంఘించే దుకాణాలపై చర్యలు తీసుకునేదెప్పుడు..? ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన శాఖలోనే ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వసూళ్ల ఆరోపణలపై విచారణ జరిపించాలి. అధికారిక రుసుముల వివరాలను బహిర్గతం చేయడంతో పాటు, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. పండుగ వేళ ప్రజల భద్రతకు భరోసా కల్పించాల్సిన అధికార యంత్రాంగం ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





దేశ సమగ్రతకు కృషి చేయాలి

- చిట్టిగిద్దలో నిర్మాణంలో ఉన్న శివాజీ మహారాజ్ గద్దెను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం
- ప్రతి గ్రామంలో ఎల్ ఈడీ హైమాస్ట్ లైట్ల ఏర్పాటు
- ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సందేశం

ప్రజావాయిస్/నవాబ్ పేట్: మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం చిట్టిగిద్ద గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ గద్దెను పరిశీలించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, హిందువుల ఐక్యతతో పాటు దేశ సమగ్రత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం నవాబ్ పేట్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పంపిన సందేశాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులకు తెలియజేస్తూ ప్రతి గ్రామంలో ఎల్ఈడీ హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ నవాబ్ పేట్ మండల అధ్యక్షుడు చంద్రకాంత్, శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రావు, మహేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి, అర్జున్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట్, నరసింహులు, మణికంఠ రెడ్డి, శ్రీనివాస్, మహేందర్, శ్రీకాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు.. అర్హులందరికీ ఇళ్లు!

- పేదింట పండుగ వెలుగులు
- లబ్ధిదారుల చెంతకు మంత్రి పొంగులేటి!
- మూడో, నాలుగో విడతల్లోనూ ఇళ్ల మంజూరుకు హామీ!
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ, విమర్శించే వారికి పనులతోనే సమాధానం
- మంత్రి పొంగులేటి



ప్రజా వాయిస్ ఖమ్మం: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం, కూసుమంచి మండలం పాలేరు గ్రామాల్లో మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో ఆయన ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొని, లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆడబిడ్డలకు, అన్నదమ్ములకు మంత్రి పొంగులేటి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఆయన స్పష్టం చేశారు. మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షలు, హైదరాబాద్‌లో మరో లక్ష... మొత్తంగా 8 లక్షల ఇళ్లను భారీ వ్యయంతో నిర్మించి పేద వారికి అందించాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు.మొదటి విడతలో మంజూరైన ఇళ్లలో ఇప్పటికే 2 లక్షల 21 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావడం ఎంతో సంతోషకరమన్నారు. మొదటి దీపావళి కావడంతో రాష్ట్రవ్యాప్తంగా వార్డు సభ్యుని నుంచి ముఖ్యమంత్రి వరకు అందరూ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారితో కలిసి పండుగ జరుపుకుంటూ సెల్ఫీలు దిగి అప్‌లోడ్ చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కావడం వల్ల పేదవారి ముఖాల్లో వెలుతురు, నిజమైన ఆనందం కనిపిస్తోందని మంత్రి పేర్కొన్నారు.అయితే, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి కేవలం రెండు విడతలతో ఆగిపోదని, ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మూడో విడత, నాలుగో విడతల్లో కూడా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించి తీరుతామని తేల్చిచెప్పారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలతో పాటు ప్రతిపక్ష నాయకులు కూడా గమనించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, మండల తహశీల్దార్ రాంప్రసాద్, సైదులు, ఎంపీడీవో యం.యాదయ్య జశ్వంత్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడాలి గోవింద రావు, కోరుట్లగూడెం సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు నెల్లూరి భద్రయ్య, రామచంద్రాపురం సర్పంచ్ దుద్దేల పవన్, రాయిగూడెం సర్పంచ్ బోయిన వేణు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, యడవల్లి సైదులు, యడవల్లి నాగరాజు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, రెడ్డిమళ్ల బాబు రెడ్డి, కొత్తపల్లి సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.





S. No.	Mandal	Name of Primary /UP School to open Pre-Primary during 2026-27	U-DISE Code	Remarks
1	CHENNARAOPET	MPPS CHENNARAOPET	36111000301	
2	CHENNARAOPET	MPUPS YELLAIGUDEM	36111000908	
3	CHENNARAOPET	MPPS KONAPURAM	36111000403	
4	CHENNARAOPET	MPPS SC COLONY	36111001001	
5	DUGGONDI	MPPS MALLAMPALLY	36110600605	
6	DUGGONDI	MPUPS DESAIPALLY	36110600506	
7	DUGGONDI	MPUPS CHAPALABANDA	36110601406	
8	DUGGONDI	MPPS MANDAPALLI	36110601401	
9	GEESUGONDA	MPPS GEESUGONDA	36110400701	
10	GEESUGONDA	MPPS DHARMARAM	36110401601	
11	GEESUGONDA	MPPS GORREKUNTA	36110401503	
12	GEESUGONDA	MPUPS MANUGONDA	36110400303	
13	KHANAPUR	MPPS ASHOKNAGAR	36110900201	
14	KHANAPUR	MPPS KHANAPUR	36110900401	
15	KHANAPUR	MPPS MANGALAVARIPET	36110901404	
16	KHANAPUR	MPPS MANUBOTHULAGADDA	36110900407	
17	KHILA WARANGAL	GUPS BOMBAY RICE MILL	36121001108	
18	KHILA WARANGAL	GPS(G) RANGASAIPET	36121000916	
19	KHILA WARANGAL	GPS ORUS (TM)	36121001104	
20	KHILA WARANGAL	GUPS SRR THOTA	36121001114	
21	NALLABELLY	MPPS NALLABELLY	36110701403	
22	NALLABELLY	MPPS MUDUCHEKKALAPALLY	36110700602	
23	NALLABELLY	MPUPS BOLLONIPALLY	36110700403	
24	NALLABELLY	MPPS NANDIGAMA	36110700101	
25	NARSAMPET	MPPS GURIJALA	36110801401	
26	NARSAMPET	MPPS MUGDUMPURAM	36110801502	
27	NARSAMPET	MPPS MUTHOJIPET	36110800405	
28				
29	NEKKONDA	MPPS NEKKONDA	36111500701	
30	NEKKONDA	MPUPS BANJARAPALLY	36111500408	
31	NEKKONDA	MPUPS CHINNAKORPOLE	36111501705	
32	NEKKONDA	MPPS VENKATAPUR	36111501401	
33				
34	PARVATHAGIRI	MPUPS ANNARAM	36111401203	



ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీలో గోల్ మాల్

- నెక్కొండ, వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లో ఇన్స్ట్రక్టర్ల నియామకాలపై అభ్యర్థుల ఆవేదన
- ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీ పై జిల్లాలో ఆందోళనలు
- మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి శిక్షణకు పిలుపు
- చివరి నిమిషంలో స్థానికులకు కాకుండా ఇతరులకు అవకాశం?
- మెరిటి లిస్టులో ఉన్నవారికి కాకుండా ఇంటర్వ్యూల పేరుతో కొత్త ఎంపికలు చేశారంటున్న బాధితులు
- .అధికారులు ఆమ్యాన్యాలకు ఒడికట్టి ఉద్యోగాలను ఇప్పించారు అంటూ బహిర్గత చర్చలు..'
- ప్రభుత్వ ఒత్తిళ్లతోనే' అని రహస్యంగా అధికారులు చెబుతున్నారంటూ బాధితుల ఆందోళన

ప్రజా వాయిస్ వరంగల్ బ్యూరో: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన గుర్తింపు పొందిన PM SRI మరియు ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీ ఇన్స్ట్రక్టర్ల నియామకాలను గత జూన్ నెలనుండి నియామక ప్రక్రియను ఆయా మండల విద్యాధికారితో కూడిన కమిటీతో నిర్వహించారు.మెరిట్ లిస్టులను జిల్లా అధికారులకు పంపివ్వగా అక్కడనుండి వచ్చిన మెరిట్ లిస్టులను మండల అధికారులు తారుమారు చేసి అనర్హులకు రాజకీయ ప్రోద్బలాలతో అప్పచెప్పారని జిల్లాలో మెరిట్ లిస్టులో ఉన్న ఉద్యోగం రాకపోవడంతో పాఠశాలల్లో ఆశావాహులు ఆందోళనలు చేస్తున్నారు..ఐతే ఇక్కడ ఆయా పాఠశాల పరిధిలో ఉన్న వారికే మెరిట్ ప్రాధాన్యత ఇవ్వనుండగా అనర్హులనుండి కూడా కొంత అమ్యామ్యాలు తీసుకునీ ఉద్యోగ అవకాశాలు కల్పించారనే బలమైన ఆరోపణలు జిల్లాలోని నెక్కొండ మరియు వర్ధన్నపేట,రాయపర్తి మండలాల్లో బలంగా వినిపిస్తున్నాయి..

మెరిట్ లో ముగ్గురు సెలెక్ట్..
అనర్హత ఉన్నవారికి ఉద్యోగ వరమా.??

ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్ల నియామకాల విషయంలో తమకు తీవ్ర అన్యాయం జరిగిందని నెక్కొండ మండలానికి చెందిన నలుగురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత జూన్లో వరంగల్ జిల్లాలో ఇన్స్ట్రక్టర్ నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేయగా, అకాడమిక్ మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేశారని తెలిపారు. ఈ ప్రక్రియలో కోనూరు విజయ్ (బిస్కుకోర్పల్లి), పొడిశెట్టి ప్రవళిక (నెక్కొండ మండలం), వేల్పుగొండ శ్రీవిద్య (బంజరుపల్లి), దుగ్గాల దివ్య (వెంకటాపురం) ఎంపికయ్యామని పేర్కొన్నారు. ఎంపికైనట్లు అధికారుల నుంచి ఫోన్ రావడంతో శిక్షణకు హాజరవ్వమని, ఆగస్టు 3న శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ నిర్వహిస్తారని బాధితులు తెలిపారు. నాలుగు రోజుల శిక్షణ ఉంటుందని చెప్పి మొదటి రోజు శిక్షణ అనంతరం వాట్సాప్ గ్రూపుల్లో తమను చేర్చారని వెల్లడించారు. అయితే శిక్షణ అనంతరం నియామక ప్రక్రియ నిలిపివేయడంతో తమకు పోస్టింగ్లు వస్తాయని ఎదురుచూశామని చెప్పారు.తమకు పోస్టింగ్ సమాచారం రాకపోవడంతో అధికారులు మరోసారి సంప్రదించగా, మీరు ఎంపిక కాలేదని, ఇంటర్వ్యూల ఆధారంగా మళ్లీ ఎంపిక చేశామని, అందులో వేరే అభ్యర్థులు ఎంపికయ్యారని చెప్పడంతో ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యామని బాధితులు తెలిపారు. తమ గ్రామాలకు చెందిన ఇతర వ్యక్తులను తమ స్థానాల్లో నియమించినట్లు తెలిసింది అని ఆరోపించారు. మొదటి మెరిట్ ఆధారంగా ఎంపిక చేసి, శిక్షణకు పిలిచి, అన్ని ప్రక్రియలు పూర్తయ్యే దశకు వచ్చిన తర్వాత తమను పక్కనపెట్టి కొత్తవారిని ఎలా ఎంపిక చేశారని ప్రశ్నిస్తున్నారు.

రాయపర్తి ,వర్ధన్నపేట లోనూ ఇదే తంతుగా పోస్టుల భర్తీలో అక్రమాలు అంటూ ఎంఈవో కార్యాలయం ఎదుట ఆందోళన..

వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్,ఆయా పోస్టుల ఎంపికలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బాధితులు ఎంఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.ప్రభుత్వ పాఠశాలలో బడీడు పిల్లలను చేర్పించే ఉద్దేశంతో గౌరవ వేతన ప్రాతిపదికన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి అధికారులు దరఖాస్తులు స్వీకరించి ఇంటర్వ్యూలు నిర్వహించి శిక్షణ కూడా ఇచ్చారు. ట్రైనింగ్ పూర్తయిన తర్వాత అర్హులైన నిజమైన అభ్యర్థులను పక్కనపెట్టి, నిబంధనలకు విరుద్ధంగా అనర్హులను ఎంపిక చేశారని బాధితులు మండిపడ్డారు.సమగ్ర విచారణకు ఈ నియామకాల్లో జరిగిన అవకతవకలపై వెంటనే విచారణ జరిపి, అర్హులైన స్థానిక అభ్యర్థులకు న్యాయం చేయాలని వారు ఎంఈఓ ఆఫీస్ ఎదుట ఆందోళన చేపట్టారు..ఈ విషయంపై ఎక్కడికి వెళ్లినా తమకు న్యాయం జరగడం లేదని, నియామకాల విషయంలో ప్రభుత్వ స్థాయి నుంచి ఒత్తిళ్లు ఉన్నాయని అధికారులు చెబుతున్నట్టు బాధితులు పేర్కొంటున్నారు. రాజకీయ కోణంలోనే తమకు అన్యాయం జరిగిందనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే తమ ఆరోపణల మీద అసలు కారణాలేమిటో అధికారులు అధికారికంగా వెల్లడించాలి డిమాండ్ చేస్తున్నారు..

నాలుగు నెలల సమయం వృధా..

కలెక్టర్ చిరవ్వినుకొని న్యాయం చేయాలని వేడుకోలు!ఉద్యోగం వస్తుందనే నమ్మకంతో ప్రైవేట్ ఉద్యోగాలను సైతం పక్కనపెట్టి నాలుగు నెలలుగా ఎదురు చూశామని, శిక్షణకు వెళ్లి వాట్సాప్ గ్రూపుల్లో చేరిన తర్వాత కూడా ఉద్యోగం దక్కకపోవడంతో ఏం చేయాలో తోచక తమ ఆవేదనను బయటపెడుతున్నామని బాధితులు తెలిపారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మొదటి మెరిట్ జాబితా, ఇంటర్వ్యూ జాబితా, తుది నియామకాల వివరాలను బహిర్గతం చేయాలని కోరుతున్నారు. నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి, అర్హత ఆధారంగా ఎంపికైన తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అభ్యర్థులు వినతి చేస్తున్నారు.





ఆదర్శ యువకుడిలా ఆటో డ్రైవర్

- కలాంగులకు వృద్ధులకు ఉచిత సేవ చేస్తున్న రజిని!
- అనేక స్వచ్ఛంద కార్యక్రమాలకు ఆదర్శప్రాయుడు
- ఆర్టీసీ సేవలు ఉచితాలు కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు
- ప్రజా సేవకు చేయూతనిస్తే మరెన్నో సేవలు కొనసాగిస్తానంటున్న వైనం

అతను ఒక ఆటో డ్రైవర్ పదవ తరగతి వరకు చదువుకొని కుటుంబ భవిష్యత్తు కోసం ఫైనాన్స్ కంపెనీ సహకారాలతో ఓ ఆటోని నడుపుకుంటూ వృద్ధులకు గర్భిణీ స్త్రీలకు ఉచితంగా సేవలందిస్తున్న సందర్భ విధానం నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణాలను అందిస్తున్నామని ఆదేశాలు ఇచ్చిన ప్పటికీ కుటుంబ భారాన్ని లెక్కచేయకుండా అదే సర్వీసును యధాదిదీగా కొనసాగించటం తనకు ఆనందాన్నిస్తుందని సొంగ రజిని మీడియా ముఖంగా తెలుపుతున్నారు. 1995 96 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేయటం తదుపరి కుటుంబం భారం భుజాన్ని వేసుకొని ప్రస్తుత రోజుల్లో ఆటోలు నడపడం కష్టతరంగా ఉన్నప్పటికీ అవి ఏమీ లెక్కచేయకుండా ప్రజాసేవ ముఖ్యమని భావించి మానవ దృక్పథంతో వృద్ధులకు వికలాంగులకు ఆటో సర్వీస్ ను కల్పించడం ఒక విశేషమే ప్రస్తుత రోజుల్లో బండిని నడపాలంటే ఆయిల్ ప్రధానం అటువంటి ఆయిల్ ప్రస్తుతం 100 రూపాయలు ధరల పలుకుతున్నప్పటికీ అవి ఏమీ లెక్కచేయకుండా తాను సంపాదించుకున్న దాంట్లోనే కొంత భాగాన్ని ప్రజలకు వినియోగించటం కుటుంబ భారం కొంత ఇబ్బందులకు గురైనప్పటికీ ప్రజా సేవను మరిచేది లేదని తెలపటం విశేషం అంతేకాకుండా ఇద్దరు పిల్లలతో ప్రస్తుత పరిస్థితులలో బతుకు బండిని లాగటం కష్టతరంగా ఉంటుందని స్వచ్ఛందంగా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే మరింత సేవలు కొనసాగించే ఆదర్శమూర్తిగా నిలుస్తానని సొంగ రజిని మీడియా ముఖంగా తెలిపినారు

గొర్రెలకు షెడ్లు, నీటి తోట్లు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి

- రాత్రి వేళ దొంగల, కుక్కల బెడద తో పెంపకదారులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం
- తాగునీరు, గడ్డి కొరతపై ముందస్తు చర్యలు చేపట్టాలి
- ప్రభుత్వం పోరంబోకు భూములలో మేత కోసం గడ్డి పెంపకాన్ని చేపట్టాలి
- గొర్రెల మేకల పెంపకందారుల సంఘం (GMPS) రాష్ట్ర కమిటీ సభ్యుడు గుండా వెంకటయ్య డిమాండ్



ప్రజా వాయిస్/రఘునాథ పల్లి (స్టేషన్ ఘనపూర్)జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజవర్గం రఘునాథ్ పెల్లి మండల కేంద్రంలోని గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమం కోసం ప్రభుత్వమే సమీకృత షెడ్లు మరియు నీటి తోట్లను ఉచితంగా నిర్మించి ఇవ్వాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం (GMPS) జి ఎం పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గుండా వెంకటయ్య డిమాండ్ చేశారు. (GMPS) జి ఎం పి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రఘునాథపల్లి మండల కార్యదర్శి గద్ద రాజు ఆధ్వర్యంలో మండలంలోని కోడూర్, అశ్వారావు పల్లి గ్రామాలలో గొర్రెల కాపరుల స్థితిగతులపై ప్రత్యేక సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా గుండా వెంకటయ్య మాట్లాడుతూ... గ్రామాలలో రాత్రి వేళల్లో దొంగల బెడద మరియు కుక్కల దాడి వల్ల అనేక గొర్రెలు, మేకలు మృతి చెంది పెంపకందారులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య నివారణకు కాపరులందరికీ ఒకే చోట సమీకృత షెడ్లను ప్రభుత్వం నిర్మించాలని కోరారు.

తాగునీరు, గడ్డి కొరతపై ముందస్తు చర్యలు చేపట్టాలి

రాబోయే రోజుల్లో 'ఎల్-నీనో' ప్రభావంతో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని, కొన్ని గ్రామాల్లో రాబోయే నెల రోజుల్లో గొర్రెలు, మేకలకు తాగడానికి నీళ్లు కూడా దొరకని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పోరంబోకు భూములలో మేత కోసం గడ్డి పెంపకాన్ని చేపట్టాలని మరియు ప్రతి గ్రామానికి కనీసం ఐదు నీటి తోట్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పశుసంవర్ధక శాఖ అధికారుల తీరుపై మండిపాటు

పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా జిల్లాల్లోని అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న సీజన్‌లో గొర్రెలు, మేకలకు అవసరమైన నట్టల నివారణ మందులు, పీపీఆర్ (PPR), తుమ్మ వ్యాధి/తల్లి టీకాలు మరియు ఇతర వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇతర ప్రాంతాల నుంచి వలసలు వచ్చే గొర్రెల పెంపకందారులను కూడా అన్ని విధాలా ఆదుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ నాయకులు, పెంపకందారులు గోదాల కనకయ్య, గోరిగే యాదగిరి, గాజుల రాములు, కర్రె యాదగిరి, గాజుల రామచంద్రం, మంద రాజు, మంద శేఖర్, ఉమేష్, మెరుగు నాగరాజు, తోటకూరి బొందయ్య, తోటకూరి శేఖర్, గోరిగే వెంకటేష్, గోరిగే భాస్కర్, కొల్పుల బిక్షపతి, సానిక చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు



సీఎం పిలుపునకు ఎమ్మెల్యే బత్తుల ఆచరణ

- ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు
- సీఎం జన్మదిన వేడుకలు
- తకెల్లపాడు తండాలో లబ్ధిదారు కుటుంబంతో దీపావళి పండుగ సంబరాలు
- కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన బత్తుల లక్ష్మారెడ్డి

ప్రజా వాయిస్ | మిర్యాలగూడ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపును ఆచరణలో పెడుతూ మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రజల మధ్య దీపావళి సంబరాలను జరుపుకున్నారు. మిర్యాలగూడ మండలం తకెల్లపాడు తండా గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారు భూక్యా సుజాత నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. నూతన గృహానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముఖ్యమంత్రి పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారు కుటుంబంతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొని పండుగ సంతోషాన్ని పంచుకున్నారు.ఇదే సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి పిలుపు.. ఎమ్మెల్యే ఆచరణ.. ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంట్లో దీపావళి వెలుగులు.. పార్టీ శ్రేణుల మధ్య ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.. ఇలా ఒకే వేదికపై పండుగ సంబరాలు, జన్మదిన వేడుకలు నిర్వహించారు.

బీఆర్ఎస్ యువ నాయకుడు అనిల్ ముందస్తు అరెస్ట్!

- పోలీసుల చర్యను ఖండించిన బీఆర్ఎస్ నాయకులు
- పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన



ప్రజావాయిస్/వికారాబాద్: కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వికారాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు అనిల్‌ను అర్ధరాత్రి 2:30 గంటలకు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు ఖండించారు.ఈ ఘటనపై బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను అడ్డుకోవడమేనని నాయకులు పేర్కొన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలను అణచివేసే ప్రయత్నాలను సహించబోమని తెలిపారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజల గొంతుకగా నిలుస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, మండల, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్లు అశోక్, సుభాన్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షుడు గయాజ్, నాయకులు గిరీష్ కొఠారి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ చెంతకు సిద్దులూరు రైతులు!

- అరక ఇన్ఫ్రా పనులతో మూసుకు పోయిన వ్యవసాయ దారులు?
- 100 మంది రైతులకు తప్పని తిప్పలు
- పొలాలకు దారి కల్పించేలా చర్యలు తీసుకోవాలని వేడుకోలు



ప్రజావాయిస్/వికారాబాద్: అరక ఇన్ఫ్రా ప్రైవేటు లిమిటెడ్ పనుల కారణంగా తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు దారి లేకుండా పోతోందని సిద్దులూరు గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ నవంబర్ 6న వికారాబాద్ ఎమ్మెల్యే,అసెంబ్లీ స్పీకర్ కు వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం..గ్రామ పరిధిలో చేపడుతున్న అరక ఇన్ఫ్రా ప్రైవేటు లిమిటెడ్ నిర్మాణ పనుల వల్ల సుమారు 100 మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. తమ వ్యవసాయ భూములకు వెళ్లే మార్గాలు దెబ్బతినడంతో సాగు పనులు, ఇతర వ్యవసాయ అవసరాల కోసం పొలాలకు చేరుకోవడం కష్టంగా మారింది.రైతుల సమస్యను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వ్యవసాయ భూములకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేయాలి. అరక ఇన్ఫ్రా నిర్మాణ పనుల వల్ల నష్టపోతున్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం లో పేర్కొన్నారు.

అంచనాని వేయలేని మురుసు ప్రళయం!?

- ఆరు నెలల కష్టాన్ని ఒక్క రోజులో నేలమట్టం చేసిన వైనం!
- ఎకరం వరికి 40,000 వ్యయంతో సాగు చేసిన మట్టి పూలు!?

అగ్రికల్చర్ అధికారుల సహకారాలు ఎంతో తెలియక రైతన్న ఎదురుచూపులు ప్రభుత్వం ఆదుకుంటుందా! ఆదరిస్తుందా! అన్న సన్నగ్గంలో కార్మికులు ఇసుకమేటు లేసి నేలమట్టం చేసిన మురుసు తుఫాన్!?



ప్రజా వాయిస్ అశ్వారావుపేటరాష్ట్రవ్యాప్తంగా ఈ నెల నాలుగో తారీఖు పకృతి వైపరీత్యా సంభవించిన మురుసు తుఫాన్ తీవ్ర అనారుస్టీ అతివృష్టిని సృష్టించిందని చెప్పుకోవచ్చు ముఖ్యంగా ఆరు నెలల కాయ కష్టం చేసి రైతన్న పండించిన పంటను నేలమట్టం చేసే విధ్వంసం అయిందని తెలుస్తుంది. కొన్నిచోట్ల భారీ వృక్షాలతో పాటు రహదారులు చెరువులు కుంటలో ఏకం కావడమే కాకుండా భారీగా వరద గ్రామాలలో కూర్చొని వచ్చి ఇళ్లను చుట్టిన సంఘటనలు ప్రజలు మర్చిపోలేదని తెలుస్తుంది ఇటువంటి సంఘటన కారణం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో చెరువులను కుంటలను కాలువలను పూడ్చి వేసి వారి కోట్లు కూడా పెట్టుకుంటున్నారు. మరికొందరు వ్యవసాయం పేరుతో కాల్వలను పూడ్చి వేయడంతో వరద ప్రవాహం ఎటు వెళ్ళాలో తెలియక గ్రామాల వైపు పరుగులు తీసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట ములకలపల్లి చంద్రుగొండ అన్నపరెడ్డిపల్లి వంటి మండలాలలో భారీగా వ్యవసాయాన్ని దెబ్బ తీసింది అటువంటి ప్రాంతాల్లో రైతులు మూడు నుండి నాలుగు ఎకరాలు కౌలు రైతులు 10 ఎకరాల మేరకు వ్యవసాయం చేసి ఎకరానికి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించే చివరి క్షణంలో నటి సముద్రంలో ముంచినంత పని చేసిందని పుట్టుడు దుఃఖంతో రైతన్న కంటితాడు పెట్టుకున్నాడు నిజానికి తెలంగాణలోని ఎక్కువగా వరి వ్యవసాయ మీదే రైతన్న ఆధారపడి వ్యవసాయం కొనసాగించేది అటువంటి సందర్భంలో భారీగా పెట్టుబడులు పెరగటం ఇటువంటి పకృతి ప్రళయాలు సంభవించినప్పుడు రైతన్నకు పుట్టడు దుఃఖమే!

చుట్టాల వచ్చారు చూసి వెళ్లిపోయారు!?

ప్రకృతి ప్రళయాలు సంభవించడం రైతుకు తీరని దుఃఖాన్ని మిగలచడం వంటి సంఘటనలు జరిగినప్పుడే ప్రధాన రాజకీయ నాయకులు ఆయా ప్రాంతాలను సందర్శించి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఎవరు అధర్యం పడొద్దు అని అన్నివేళలా సహకారాలు అందిస్తుందని ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటుందని పంటలను అంచినా వేసి రైతన్నకు మేలు చేస్తుందని చెప్పటం కొత్తేమీ కాదని రైతే రాజు అని నినాదాన్ని ప్రభుత్వం చెబుతున్న ఒకపక్క గిట్టుబాటు ధర లేక మరోపక్క పకృతి వైపరీత్యాలకు బలైపోతున్న రైతు జీవితం ఎన్నడూ బాగుపడిన సంఘటన లేదని మాటలకే తప్ప పూటలకు కూడా పనికిరాని ప్రభుత్వాలంటూ రైతు సంఘాలు సైతం మండిపడుతున్నాయి.

రైతు నాదుకోవాలంటూ గొంతెత్తు అరుస్తున్న లీడర్లు

పకృతి ప్రళయాలకు రైతుబలైపోయాడని ఎకరానికి 40 వేల రూపాయలు పెట్టుబడితో వ్యవసాయం చేసి కంటికి పసిపిల్లల కాపాడుకొని చివరకు ప్రళయానికి బలైపోతున్న విధానంపై కొన్ని రాజకీయ పార్టీ లీడర్లు రైతులను ఆదుకోవాలి! గిట్టుబాటు ధర కల్పించాలి! తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలి! తడిచిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలి! రైతుకు ఆర్థిక సహాయం అందించాలి! సబ్సిడీలో ఎరువులను అందించాలి! వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వం చేయూత కల్పించాలి! అంటూ ప్రజాపక్ష పార్టీలు గొంతెత్తి కాకిలా అరుస్తున్న పట్టించుకున్న పాపాన ఉండదని ఇటువంటి విధానం లో కఠినమైన నిబంధనలను అమలు చేస్తేనే తప్ప రైతు జీవితం బాగుపడే పరిస్థితి ఉండదని ప్రజాపక్ష పార్టీ లీడర్లు ప్రభుత్వంపై విరుసుకుపడుతున్న సంఘటన అనేక చూస్తూనే ఉన్నాము.

వ్యవసాయ శాఖ అధికారులకు అంచనా తేలని తుఫాన్ జ్ఞాపకాలు

భారీ తుఫాన్ కారణంగా మండలాల్లో వేల ఎకరాల పంటలు ధ్వంసం అయ్యాయి అటువంటి వాటిని వ్యవసాయ అధికారులు సైతం అంచనాలు కూడా వేయలేని పరిస్థితి ఏర్పడింది ప్రస్తుత పరిస్థితులలో కూలీల రేట్లు పెరగటమే కాకుండా ముఖ్యంగా విత్తనాలు ఎరువులు ఫెర్టిలైజర్స్ వంటి వాటికి అధికంగా ధరలు రెక్కలు రావడంతో ఒక ఎకరం పంట 40 వేల రూపాయల నుండి 60 వేల రూపాయల వరకు వ్యాయామం అవుతుందని రైతన్న గొంతెత్తి అరుస్తుంటే ప్రభుత్వం కేవలం రెండు మూడు వేల రూపాయలు నష్టపరిహారాన్ని చెల్లించి చేతులు దులుపుకునే పరిస్థితి కనిపిస్తుందని రైతు సంఘాల నాయకులు సైతం తీవ్రంగా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిద్ద సుత్తితో ఆలోచింపజేసి భారీగా నష్టపోయిన రైతన్నకు ఎకరానికి 20వేల రూపాయల వరకు నష్టపరిహారం చెల్లిస్తే కొంతవరకు రైతు వడ్డిన పడే పరిస్థితి ఉంటుందని కౌలు రైతులకు సైతం ప్రభుత్వం ఆదుకోవాలని నియోజకవర్గ రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



నయీం కుటుంబానికి ప్రెస్ క్లబ్ చేయూత

- మానవత్వమే ప్రధాన లక్ష్యంగా సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రెస్ క్లబ్ ప్రాధాన్యం,
- రూ.3 వేల విలువైన నిత్యావసర సరుకుల అందజేత,

ప్రజా వాయిస్, చిలుకూరు, నవంబర్ 08 : ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సమాజ సేవలో జర్నలిస్టులు ముందుండాలని చిలుకూరు మండల ప్రెస్ క్లబ్ నిరూపించింది. బైక్ ప్రమాదంలో గాయపడి గత రెండు నెలలుగా పనికి వెళ్లలేక జీవనోపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిలుకూరు మండలానికి చెందిన బైక్ మెకానిక్ మొగల్ నయీంపాషా కుటుంబానికి ప్రెస్ క్లబ్ సభ్యులు చేయూత అందించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ మీరా సాహెబ్ చొరవతో రూ.3 వేల విలువైన నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను కుటుంబ సభ్యులకు అందజేశారు.ప్రమాదం కారణంగా వృత్తికి దూరమై కుటుంబ పోషణ భారంగా మారిన నయీంపాషా పరిస్థితిని గుర్తించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ తోటి జర్నలిస్టులతో చర్చించి సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారంతో నిత్యావసర సరుకులను సమకూర్చి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ మాట్లాడుతూ జర్నలిస్టులు కేవలం వార్తల సేకరణ, ప్రచురణకే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న సమస్యలను గుర్తించి, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సహాయం అందేవిధంగా చూస్తామని తెలిపారు. సమాజంలో సేవాభావం, మానవత్వం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పేర్కొన్నారు.ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి నిత్యావసర సరుకులు అందించిన చిలుకూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులకు మొగల్ నయీంపాషా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్ (ప్రజావాణి), నూకపంగు వీరబాబు (నినాదం), కందుకూరి వంశీకృష్ణ (జనం సాక్షి), అమరగాని కృష్ణ గౌడ్ (మీడియా టుడే), గవిని ఆంజనేయులు (మన దీపం), బొలిశెట్టి నాగేంద్రబాబు (అక్షిత న్యూస్), కందుకూరి కృష్ణమూర్తి (విజన్ ఆంధ్ర), లక్ష్మణ్ (నమస్తే తెలంగాణ), ఐనుద్దీన్ (జనం న్యూస్), న్యాయవాది కన్నం సాహెబ్, బీఆర్ఎస్ నాయకులు షేక్ పాషా, మసీదు కమిటీ అధ్యక్షులు యూసఫ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చెట్లను కాపాడాల్సిన అధికారులే చెట్లను నరికేస్తున్నారా?

- ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం ముప్పు పొంచి ఉంటే.. మరోవైపు పచ్చని చెట్లపై అధికారుల గొడ్డలి!
- రాయగిరిలో ఇష్టారాజ్యంగా చెట్ల తొలగింపు..
- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలి అంటున్న స్థానికులు

ప్రజా వాయిస్,భువనగిరి.ఒకవైపు వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తుంటే, మరోవైపు పచ్చని చెట్లను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులే చెట్ల తొలగింపునకు పాల్పడుతున్నారనే ఆరోపణలు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.భువనగిరి మున్సిపాలిటీలోని రాయగిరి కలెక్టరేట్ 3, 4వ వార్డుల పరిధిలో మోత్కూరు రోడ్డులో పోచమ్మ గుడి నుంచి సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ మీదుగా 163వ జాతీయ రహదారి మసీదు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను పెద్దఎత్తున నరికివేయడంతో పాటు, చెట్లను పెకిలించి తొలగించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ఒకవైపు హరిత హారం కార్యక్రమం ద్వారా కోట్లాది మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతోంది. ప్రజలకు చెట్ల ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కలు నాటాలని పిలుపునిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం హరితహారం ద్వారా పెంచిన చెట్లనే తొలగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎల్ నినో ప్రభావం ఒకవైపు.. చెట్ల నరికివేత మరోవైపు!

ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశాలపై ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న చెట్లను సంరక్షించాల్సింది పోయి, పచ్చని చెట్లను నరికివేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.చెట్లు కేవలం నీడను మాత్రమే ఇవ్వవు. అవి వాతావరణ సమతుల్యతను కాపాడటంలో, గాలిని శుద్ధి చేయడంలో, భూగర్భ జలాల పరిరక్షణలో, జీవవైవిధ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. వేసవిలో ప్రజలకు, పశుపక్ష్యాదులకు ఆశ్రయంగా నిలిచే చెట్లను తొలగిస్తే భవిష్యత్తులో తీవ్ర పర్యావరణ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది.రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టాల్సి వచ్చినా, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి సాధ్యమైనంత వరకు చెట్లను కాపాడాల్సిన అవసరం ఉంది. అత్యవసరంగా చెట్లను తొలగించాల్సిన పరిస్థితి ఉంటే సంబంధిత అనుమతులు, నిబంధనలు పాటించడంతో పాటు తొలగించిన ప్రతి చెట్టుకు బదులుగా తగిన సంఖ్యలో కొత్త మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలి.



అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి!

రాయగిరి ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా చెట్ల తొలగింపు విషయంలో ఎవరి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు? సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకున్నారా? పర్యావరణ నిబంధనలు పాటించారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది.జిల్లా కలెక్టర్ గారు, భువనగిరి ఎమ్మెల్యే గారు, మున్సిపల్ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై తక్షణమే దృష్టి సారించాలి. బాధ్యులైన అధికారులు లేదా సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు విచారణలో తేలితే వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి.


అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసం చేయొద్దు!

రోడ్లు, భవనాలు, ఇతర అభివృద్ధి పనులు ప్రజల అవసరాలే అయినప్పటికీ, పర్యావరణాన్ని నాశనం చేసి సాధించే అభివృద్ధి సమాజానికి ఎంతమాత్రం మేలు చేయదు. నేడు మనం నరికివేసే ఒక్క చెట్టు రేపటి తరాలకు అందాల్సిన నీడను, స్వచ్ఛమైన గాలిని దూరం చేస్తుంది.ప్రజల నుంచి వస్తున్న ఈ ఆవేదనను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలి. రాయగిరిలో చెట్ల తొలగింపుపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తొలగించిన చెట్ల స్థానంలో కొత్త మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.ప్రభుత్వం చెట్లను కాపాడాలని చెబుతుంటే.. క్షేత్రస్థాయి అధికారులు చెట్లను తొలగించడం ఎంతవరకు సమంజసం? దీనికి బాధ్యత ఎవరిది? జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పాలి!



సస్పెన్షన్ సెగ మధ్య.. గిరిజన మహిళకు రైల్వే మండలి పదవి

- కొయ్యూరు లకావత్ లక్ష్మికి డీఆర్ యూసీసీ సభ్యురాలిగా నియామకం
- ధ్రువీకరణ పత్రం జారీ



ప్రజా వాయిస్,మంథని. కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ చర్యలతో రాజకీయంగా చర్చలోకి వచ్చిన కొయ్యూరు గ్రామానికి చెందిన గిరిజన మహిళ లకావత్ లక్ష్మికి కీలక గుర్తింపు లభించింది. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో ఆమెకు రైల్వే డివిజనల్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డీఆర్‌యూసీసీ) సభ్యురాలిగా నియామకం జరిగింది. ఈ మేరకు ఆమెకు నియామక ధ్రువీకరణ పత్రం కూడా అందింది.ఇటీవల ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్న కార్యక్రమానికి హాజరైన నేపథ్యంలో లకావత్ లక్ష్మితో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులపై పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. ఈ పరిణామంపై ఎంపీ వంశీకృష్ణ స్పందిస్తూ పార్టీ నాయకత్వానికి తన అభ్యంతరాన్ని తెలియజేశారు.ఈ పరిణామాల నేపథ్యంలోనే లకావత్ లక్ష్మికి రైల్వే సలహా మండలి సభ్యురాలిగా నియామకం.. ఈ రెండు పరిణామాలు మంథని రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. ప్రస్తుతం లకావత్ లక్ష్మి నియామకం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

కార్యకర్తలు మదనపడుతుండ్రు

- దీపావళి వెళ్లిపోయినా.. దక్కని మార్కెట్ కమిటీ పదవులు
- పదవులేవి.. నియామకాలెప్పుడు
- ఆశావహుల్లో ఉత్కంఠ
- ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఆ నియోజకవర్గంలో నియామకాలపై సర్వత్ర చర్చ



నల్గొండ,ప్రజా వాయిస్: దీపావళి పండుగ గడిచిపోయింది.. కానీ ఆ నియోజకవర్గంలో మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకాలపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. పండుగ నాటికైనా పదవుల భర్తీ జరుగుతుందని ఆశించిన ఆశావహులకు నిరాశే ఎదురైంది. పార్టీ కోసం కష్టపడ్డారు.. ఎన్నికల్లో శ్రమించారు.. నాయకుల వెంట నడిచారు.. అధికారంలోకి వస్తే తమకు గుర్తింపు లభిస్తుందని ఆశించారు. కానీ కీలకమైన మార్కెట్ కమిటీల పదవుల భర్తీపై స్పష్టత లేకపోవడంతో ఆశావహులు, పార్టీ కార్యకర్తల్లో ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. కొత్త పాలకవర్గాలు ఎప్పుడు ఏర్పాటవుతాయి.. తమకు పదవులు ఎప్పుడు దక్కుతాయి.. అన్న ప్రశ్నలు ఆ నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి.

పార్టీ కోసం పనిచేశాం.. గుర్తింపు ఎప్పుడు

పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యకర్తలు, నాయకులు నామినేటెడ్ పదవులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తమ కష్టానికి తగిన గుర్తింపు లభిస్తుందని భావించారు. ముఖ్యంగా మార్కెట్ కమిటీల చైర్మన్, పాలక వర్గ సభ్యుల పదవులపై పలువురు ఆశలు పెట్టుకున్నట్లు స్థానికంగా చర్చ సాగుతోంది.అయితే నియామకాలపై స్పష్టత లేకపోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. పార్టీ కోసం ఇన్నాళ్లు పనిచేసిన తమకు అవకాశం ఎప్పుడు వస్తుందో తెలియక కొందరు కార్యకర్తలు మదనపడుతున్నారనే చర్చ వినిపిస్తోంది. దీపావళి నాటికైనా నియామకాలు జరుగుతాయని ఆశించిన వారికి నిరాశే మిగిలింది.

మార్కెట్ కమిటీల మాటేమిటి

వ్యవసాయ రంగంలో కీలకమైన మార్కెట్ కమిటీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. రైతుల పంటల విక్రయాలు, మార్కెట్ యార్డుల్లో మౌలిక సదుపాయాలు, రైతులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఈ కమిటీల పాత్ర కీలకం. ఇలాంటి ముఖ్యమైన కమిటీలకు కొత్త పాలకవర్గాలు ఎప్పుడు ఏర్పాటవుతాయన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.కమిటీల నియామకాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోంది.. ఎన్నికలు నిర్వహిస్తుందా.. నామినేషన్ల ద్వారా చైర్మన్లు, సభ్యులను నియమిస్తుందా.. అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక ప్రకటన వెలువడితేనే నియామకాలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది.

ఆశావహుల్లో ఉత్కంఠ.. కార్యకర్తల్లో మదనం

రాజకీయాల్లో పదవులు ఆశించడం సహజమే. అయితే పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభించాలని కార్యకర్తలు భావిస్తుంటారు. ఈ నేపథ్యంలో మార్కెట్ కమిటీల పదవుల భర్తీపై నెలకొన్న అనిశ్చితి ఆ నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.మరోవైపు పదవుల భర్తీతో పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత లభించడంతో పాటు రైతులకు సంబంధించిన సమస్యల పరిష్కారం లోనూ కొత్త పాలకవర్గాలు చురుకైన పాత్ర పోషిస్తాయని స్థానికులు



ఆశిస్తున్నారు.

ప్రభుత్వం ఎప్పుడు స్పష్టత ఇస్తుంది

మార్కెట్ కమిటీల నియామకాలపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. పదవుల భర్తీకి సంబంధించి ఏమైనా కసరత్తు జరుగుతోందా.. నియామకాల ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుంది.. ఆశావహులకు ఎప్పటిలోగా అవకాశం లభిస్తుంది.. అన్న ప్రశ్నలకు అధికారిక ప్రకటనతోనే సమాధానం లభించనుంది.దీపావళి పండుగ గడిచిపోయినా పదవుల భర్తీపై ప్రకటన రాకపోవడంతో ఆశావహుల్లో నిరీక్షణ కొనసాగుతోంది. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు లభిస్తుంది.. ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుంది..అన్నది ఇప్పుడు ఆ నియోజకవర్గ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



అనాథ చిన్నారులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్న సీపీ

- నిశాంత్ ఆనంద బాలసదన్ లో పండుగ సందడి
- చిన్నారులకు మిఠాయిలు, నోట్ బుక్స్ , పెన్నుల పంపిణీ
- వారి సమస్యలు, అవసరాలపై ఆరా
- పోలీస్ శాఖ తరపున అండగా ఉంటామని భరోసా
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్

ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :అనాథ చిన్నారులతో కలిసి దీపావళి పండుగను జరుపుకుని వారితో ఆనందాన్ని పంచుకున్నారు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్. కొండపాక మండల కేంద్రంలోని నిశాంత్ ఆనంద బాలసదన్‌ను ఆదివారం సందర్శించిన ఆమె.. ఆశ్రమంలోని చిన్నారులతో కొద్దిసేపు గడిపారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి, మిఠాయిలు, నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొని వారిలో పండుగ ఉత్సాహాన్ని నింపారు. పండుగ వేడుకల అనంతరం ఆశ్రమంలోని చిన్నారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొంటూ.. వారి అవసరాలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ చిన్నారులకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. చిన్నారులతో కలిసి పండుగ జరుపుకోవడం, వారికి అవసరమైన వస్తువులు అందించడం పట్ల ఆశ్రమ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలసదన్ నిర్వాహకులు, ఇన్‌స్పెక్టర్ లతీఫ్, తోగుట సీఐ శ్రీను, కుకునూరుపల్లి ఎస్ఐ బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం.. భక్తులకు అన్నప్రసాద వితరణ

- దీపావళి అమావాస్య సందర్భంగా బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం
- దాతలను అభినందించిన కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్

ప్రజా వాయిస్||రాజేంద్రనగర్: ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని,అన్నదానం మహాదానమని కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ అన్నారు.దీపావళి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం వద్ద దాతల సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మానవత్వం,సోదరభావం పెంపొందించాలన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సెంట్రింగ్ శంకర్,మల్లేష్, కృష్ణ,బాయి కాడి అంజప్ప, టీవీ9 శ్రీను,భాగ్యమ్మ, మోహన్,శివ,శ్రీను,ఉదయ్, రాజు,మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.





ఆవుల మంద మీదకు దూసుకెళ్లిన బొగ్గు లారీ!

సోనాపూర్ లో ఉద్రిక్తత.

ప్రజా వాయిస్ రెబ్బెన/ ఆసిఫాబాద్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం సోనాపూర్ గ్రామం వద్ద బొగ్గు లోడు లారీ ఆవుల మంద మీదకు దూసుకెళ్లింది. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ఈ ప్రాంతంలో సింగరేణి బొగ్గు లారీల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, లారీలు అతివేగంగా వెళ్తుండటం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని సోనాపూర్ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత సింగరేణి అధికారులు తెలపాలని, లారీల వేగాన్ని నియంత్రించి గ్రామస్తులకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



యువతకు రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యత

- తెలంగాణ రక్షణ సేనతోనే మార్పురాజేంద్రనగర్ లో పార్టీ బలోపేతానికి కృషి
- పార్టీలో చేరేందుకు యువత పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారన్ని యోజకవర్గ అసెంబ్లీ ఇన్ ఛార్జ్ నీరుడు సర్వేష్ ముదిరాజ్

ప్రజా వాయిస్||రాజేంద్రనగర్: యువతను భాగస్వాములను చేస్తూ తెలంగాణ రక్షణ సేన పార్టీని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తామని నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ నీరుడు సర్వేష్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో యువత పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.ఆదివారం అత్తాపూర్ డివిజన్‌కు చెందిన యువ నాయకుడు త్రిలోక్ సింగ్,సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.రాబోయే రోజుల్లో అన్ని డివిజన్లలో పార్టీ కార్యకలాపాలను విస్తరించి,యువతను కలుపుకొని ప్రజా సమస్యలపై పోరాడుతామని సర్వేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాతర్ల దశరథ్ ముదిరాజ్,మహిళా నాయకురాలు బోనగిరి ఇంద్ర,నవీన్ గౌడ్, చేవెళ్ల శ్రీకాంత్,ప్రవీణ్ నాయక్,వరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో అగ్నిప్రమాదం

- అట్టల తయారీ పరిశ్రమలో చెలరేగిన మంటలు
- పక్కనే ఉన్న ప్లైవుడ్ గోదాముకు వ్యాపించిన అగ్ని

ప్రజావాయిస్||రాజేంద్రనగర్: మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.అట్టల తయారీ పరిశ్రమలో ఒక్కసారిగా మంటలు చెలరేగి పక్కనే ఉన్న ప్లైవుడ్ గోదాముకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న పోలీసులు,అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మూడు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు.గోదాములో ఉన్న వారందరినీ పోలీసులు సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు.అయితే అగ్ని ప్రమాదంలో వస్తువులు దగ్ధం కావడంతో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.







కులం పేరుతో దూషణ

- ఇద్దరిపై అట్రాసిటీ కేసు
- తండ్రియల్ క్రాస్ రోడ్ వద్ద ఘర్షణ
- మెట్ పల్లి డీఎస్పీ రాములు వివరాలు

ప్రజా వాయిస్, కథలాపూర్ కులం పేరుతో దూషించిన ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు మెట్‌పల్లి డీఎస్పీ రాములు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... తండ్రియల్ క్రాస్ రోడ్ వద్ద జరిగిన ఘర్షణలో తాండ్రయల్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు తూర్తి గ్రామానికి చెందిన లొడ్యా గణేష్‌ను కులం పేరుతో దూషించారు. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు డీఎస్పీ తెలిపారు.

టపాకుల వ్యాపారంలో సిండికేట్ దందా?

- 28 దుకాణాలు.. రూ.7 లక్షల వసూళ్లపై ఆరోపణలు!
- నిబంధనలు గాలికి.. ధరల దోపిడీపై ప్రజల ఆగ్రహం



నిర్మల్ జిల్లా, ప్రజా వాయిస్ ప్రతినిధి దీపావళి పండుగను పురస్కరించుకుని ఖైంసా పట్టణంలోని గోకుల్ నగర్ బైపాస్ బ్రిడ్జి సమీపంలో ఏర్పాటు చేసిన టపాకుల దుకాణాల వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. సుమారు 28 దుకాణాలు ఏర్పాటు కాగా, వాటి నిర్వహణ, అనుమతులు, భద్రతా ఏర్పాట్లు, విక్రయ ధరలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వ్యాపారుల మధ్య సిండికేట్ ఏర్పడిందని, ప్రతి దుకాణం నుంచి రూ.25 వేల చొప్పున వసూలు చేసినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ లెక్కన సుమారు రూ.7 లక్షలు సమీకరించినట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆ డబ్బుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. టపాకుల దుకాణాల ఏర్పాటుకు నిబంధనల ప్రకారం సంబంధిత అధికారుల అనుమతులు, పేలుడు పదార్థాల విక్రయ లైసెన్సులు, అగ్నిమాపక భద్రతా చర్యలు, స్థల యాజమాన్య అనుమతులు వంటి అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. అయితే గోకుల్ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన 28 దుకాణాలకు సంబంధించిన అనుమతులు, ధ్రువపత్రాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారా? ప్రతి దుకాణానికి ప్రత్యేక లైసెన్స్ ఉందా? అనుమతించిన పరిమాణంలోనే టపాకులను నిల్వ చేస్తున్నారా? అన్న ప్రశ్నలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.

ధరల దోపిడీకి అడ్డుకట్ట ఎక్కడ?

★టపాకుల కొనుగోలుకు వచ్చే వినియోగదారుల నుంచి కొందరు వ్యాపారులు అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్యాకెట్లపై ముద్రించిన గరిష్ఠ చిల్లర ధర (MRP) కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తూకాలు, ధరల పట్టికలు, బిల్లుల జారీ వంటి అంశాలపై కూడా తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?

టపాకుల దుకాణాల వద్ద అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఇసుక బకెట్లు, నీటి సదుపాయాలు, అత్యవసర సహాయక ఏర్పాట్లు అందుబాటులో ఉన్నాయా? అగ్నిమాపక శాఖ అధికారులు పరిశీలించారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రద్దీగా ఉండే ప్రాంతంలో ప్రమాదం సంభవిస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనం, అంబులెన్స్ చేరుకునేందుకు తగిన మార్గం ఉందా అనే అంశాన్ని కూడా అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

అధికారుల పర్యవేక్షణ ఏది?

పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వ్యాపారుల మధ్య సిండికేట్ ఏర్పడి ధరలను నియంత్రిస్తున్నారనే ఆరోపణలపై కూడా విచారణ జరగాలని కోరుతున్నారు. అయితే రూ.7 లక్షల వసూళ్లు లేదా అధికారులకు డబ్బులు పంపిణీ చేశారనే ప్రచారంలో వాస్తవాలేమిటో అధికారిక విచారణ ద్వారానే తేలాల్సి ఉంది.

జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలి

నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, ఖైంసా గోకుల్ నగర్ బైపాస్ ప్రాంతంలోని అన్ని టపాకుల దుకాణాల లైసెన్సులు, అనుమతులు, భద్రతా ప్రమాణాలు, ధరల విక్రయాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలు, అధిక ధరల వసూళ్లు, నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాల కంటే వ్యాపారుల లాభాలే ముఖ్యమా? నిబంధనలు పాటించకపోతే ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం వల్ల ప్రయోజనం ఏమిటి? ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు మేల్కొని ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఖైంసా పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నవంబర్ 11 న ఛలో కలెక్టరేట్ ముట్టడి

- బెల్లంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి
- సిపిఐ మండల కార్యదర్శి ఆధ్వర్యములో బొంతల లక్ష్మీనారాయణ ఆధ్వర్యములో కరపత్రాల విడుదల.



ప్రజా వాయిస్ బెల్లంపల్లి రూరల్.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలములోని మాల గురిజాలగ్రామములో ఈ నెల 11 వ తేదీన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కరపత్రాలు విడుదల చెయ్యడం జరిగింది.తెలంగాణ రాష్ట్రములో ఎల్ నినో ప్రభావంతో సరిగ్గా వర్షాలు పడక తెలంగాణ రైతాంగం తీవ్రంగా నష్టపోవడం జరిగిందని బెల్లంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీ నారాయణ అన్నారు.ఈ కార్యక్రమములో కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సమితిసభ్యుడు మేకల రాజేశం. మాల గురిజాల శాఖ కార్యదర్శి గోమాస గంగారాం. రంగంపేట శాఖ కార్యదర్శి జూపాక తిరుమలేశ్ కలాలి భూమేశ్వర్. శ్రీనివాస్. శంకర్ .అనుకృష్ణ. సరోజ మానస తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు

- లబ్ధిదారుల ఇళ్లలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సంబరాలు
- జైత్రం తండలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం
- లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ



ప్రజా వాయిస్,దామరచర్ల. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పేర్కొన్నారు. దామరచర్ల మండలం జైత్రం తండలో అడవాత్ శివ నివాసంలో నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబాలతో మమేకమై వారికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. దీపావళి పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందాల వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడవాత్ సక్రి మంగ్తా నాయక్, అడవాత్ పాండు నాయక్, అడవాత్ వీర, అడవాత్ గాంధీ నాయక్, అడవాత్ రాయమల్, అడవాత్ అశోక్, చింటు నాయక్, మోహన్ చంద్, అజ్మీరా రవి నాయక్, వార్డు సభ్యులు అడవాత్ నాగు నాయక్, అంజీరా రవీందర్, ధారావత్ సల్లి సైదా నాయక్, సర్పంచ్ అడోత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.



డ్రగ్స్ వ్యతిరేక అవగాహన రన్‌లో కొత్తగూడ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

- 5కే రన్ లో 4, 5, 6 స్థానాలు కైవసం
- విద్యార్థులకు అభినందనలు తెలిపిన కొత్తగూడ, గంగారం ఎస్ ఐలు

ప్రజా వాయిస్ కొత్త గూడ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో ఉదయం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 5 కిలోమీటర్ల రన్‌లో కొత్తగూడ స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఈ పోటీలో కొత్తగూడ స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు వరుసగా 4, 5, 6 స్థానాలను సాధించి పాఠశాలకు, కొత్తగూడ, ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా విజయం సాధించిన ముగ్గురు విద్యార్థులను కొత్తగూడ, గంగారం ఎస్ఐలు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై యువతలో అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలు, విద్యపై దృష్టి సారించాలని సూచించారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషికి, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కొత్తగూడ, గంగారం ఎస్ఐలకు ప్రజలుప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

గుంతలతో ఇబ్బందులు.. సీపీఎం శ్రమదానం

- అధికారుల కోసం ఎదురు చూడకుండా రోడ్డుపై గుంతలను పూడ్చిన నాయకులు, కార్యకర్తలు



ప్రజా వాయిస్ – మిర్యాలగూడ.పట్టణంలోని భీమారం–సూర్యాపేట రహదారిపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన సీపీఎం నాయకులు శ్రమదానంతో సమస్య పరిష్కారానికి ముందుకొచ్చారు. సల్కునూర్ అడ్డా రోడ్డు సమీపంలోని ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పడిన పెద్ద గుంతతో పాటు రహదారిపై ఉన్న ఇతర గుంతలను నాయకులు, కార్యకర్తలు కలిసి పూడ్చివేశారు.గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉండటంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా స్వయంగా రంగంలోకి దిగి గుంతలను పూడ్చడం స్థానికుల దృష్టిని ఆకర్షించింది.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రేమడాల పరుశురాములు, రొండి శ్రీను, మండల కమిటీ సభ్యులు పెంటమల్ల సుకన్య, రేమడాల బిక్షం, ఎస్ఎఫ్ఐ నాయకులు ఝాన్సీ, రేమడాల మణిదీప్, చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఒక్కడే... వేడుకలు వేర్వేరు!

- సంస్థాన్ నారాయణపురంలో తారాస్థాయికి చేరిన కాంగ్రెస్ వర్గపోరు
- కోమటిరెడ్డి వర్సెస్ చల్లమల వర్గాల మధ్య పోరు
- ముఖ్యమంత్రి బర్త్ డే వేదికగా షాక్ లో కాంగ్రెస్ శ్రేణులు..





ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో రాష్ట్రంలో ఒకే ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఇక్కడ మాత్రం రెండు వేర్వేరు వర్గాలుగా విడిపోయి ఘనంగా నిర్వహించుకోవడం స్థానిక రాజకీయాల్లో చర్చగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల కృష్ణారెడ్డి అభిమానులు ఘనంగా నిర్వహించి పటాసులతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. దీనికి దీటుగా మరోవైపు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు కూడా ఘనంగా నిర్వహించారు.ఒకే పార్టీకి చెందిన నాయకులు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ అధినేత జన్మదినాన్ని కలిసికట్టుగా ఒకే వేదికపై జరుపుకోవాల్సింది పోయి, ఇలా ఎవరికి వారు వేర్వేరు వర్గాలుగా విడిపోయి వేడుకలు నిర్వహించడం గమనించదగ్గ పరిణామంగా మారింది. నియోజకవర్గంలో నాయకుల మధ్య నడుస్తున్న వర్గాలు అభిమానుల ముసుగులో జరుగుతున్న ఈ రాజకీయ విభాగాలు పార్టీ కేడర్‌ను తీవ్ర ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. ఏ వర్గం వెళ్లాలో తెలియక, కిందిస్థాయి కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు.పార్టీ బలోపేతం కోసం పనిచేయాల్సిన నాయకులే ఇలా వర్గాలుగా విడిపోయి ఎవరికి వారు శక్తీ ప్రదర్శనలు చేసుకోవడంపై సొంత పార్టీలోనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా మరియు రాష్ట్ర స్థాయి నాయకత్వం జోక్యం చేసుకుని, ఈ అంతర్గత కుమ్ములాటలకు అడ్డుకట్ట వేయాలని లేదంటే పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు!

మూడు చింతలపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు..
కేక్ కట్ చేసి బాణసంచా కాల్చిన నాయకులు..
జగంగూడ వృద్ధాశ్రమంలో అన్నదానం, పండ్ల పంపిణీ

మేడ్చల్, మూడు చింతలపల్లి / ప్రజా వాయిస్:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాణసంచా కాల్చి ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు.

అనంతరం సేవా కార్యక్రమాలు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు జగంగూడలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా పండ్లు పంపిణీ చేసి వారితో కొంత సమయం గడిపారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ వేడుకలు

వెంకట్రావుపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షురాలు కుల్లా పావని యాకాంతం

ప్రజా వాయిస్ వరంగల్ వర్ధన్నపేట
వర్ధన్నపేట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లల్లో దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలు కుల్లా పావని యాకాంతం పాల్గొని పటకులు కాల్చి,స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అనిత, వార్డు సభ్యురాలు ఝాన్సీ,సరితా,జడ అనిత,మహేశ్వరి,అర్చన శేఖర్,మడత మంజుల,గ్రామపార్టీ అధ్యక్షుడు చిరంజీవి,ఉప సర్పంచ్ మహేందర్,చెన్న రాజు ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాణాసంచా నిప్పురవ్వలతో చెట్ల పొదల్లో భారీగా మంటలు

- ఖాళీ స్థలంలో ఒక్కసారిగా చెలరేగిన మంటలు
- సకాలంలో స్పందించి అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
- దీపావళి వేడుకల్లో అప్రమత్తంగా ఉండాలి
- కౌన్సిలర్ కళ్యాణ్కర్ పద్మాబాయి నర్సింగరావు



ప్రజా వాయిస్ సిద్ధిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :
సిద్దిపేట జిల్లా గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఆదివారం దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడంతో ప్రమాదవశాత్తు ఖాళీ స్థలంలోని చెట్ల పొదల్లో మంటలు చెలరేగాయి. బాణాసంచా నుంచి వెలువడిన నిప్పురవ్వలు చెట్ల పొదలపై పడటంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి.



దీంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. మంటలు మరింత విస్తరించే ప్రమాదం ఉండటంతో స్థానిక కౌన్సిలర్ కళ్యాణ్కర్ పద్మాబాయి నర్సింగరావు వెంటనే స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వేగంగా స్పందించి మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బందిని స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కళ్యాణ్కర్ పద్మాబాయి నర్సింగరావు మాట్లాడుతూ.. దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో పాటు తగిన భద్రతా జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలని సూచించారు. బాణాసంచా కాల్చే సమయంలో పరిసరాలను గమనించాలని, చెట్ల పొదలు, ఖాళీ స్థలాలు, ఇళ్ల సమీపంలో టపాసులు



కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. చిన్న నిప్పురవ్వ కూడా నిర్లక్ష్యం కారణంగా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత కోసం అగ్నిమాపక సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని, సకాలంలో స్పందించి పెద్ద ప్రమాదం జరగకుండా మంటలను అదుపు చేసిన సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



రాయపర్తి లో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

జన్మదిన వేడుకలు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు
కేక్ కట్ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి

ప్రజా వాయిస్/రాయపర్తి
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కార్యాలయంలో..రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 57 వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి వర్ధణపేట వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రేడ్డి, రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర-బిక్షపతి రాయపర్తి ఉపసర్పంచ్ మచ్చ రమేష్,మండల ఉపాధక్షుడు గిరీగాని రాజు,మండల కిషన్ సేల్ అధ్యక్షుడు ఖమ్మం సోమ్మన్న మండల మైనారిటీ మండల అధ్యక్షుడు ఎండీ.అఫ్రోజ్, మండల ఏస్సి సేల్ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య బీసీ సేల్ అధ్యక్షుడు చేవ్వ కాశీనాధం మండల యూవజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మేర కళ్యాణ్ గౌడ్,మండల కార్యదర్శి మద్దేల వెంకటేష్, మహబూబ్నగర్ సర్పంచ్ పెండ్లి మహేందర్ రేడ్డి పేరుకేడు సర్పంచ్ తీగల సాయిలు, కొండూర్ సర్పంచ్ రాయిని యాకయ్య, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన విజ్జన్న జన్మదిన వేడుకలు..

- అభిమానులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు.
- 200 మందికి పైగా రక్తదానం

ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :
పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జన్మదిన వేడుకలు సుల్తానాబాద్లో అంబరాన్నంటేలా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు ఆదివారం పట్టణంలో పండుగ వాతావరణంలో వేడుకలను నిర్వహించారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ కనుకుల ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద భారీ ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు. చౌరస్తా పరిసరాలను భారీ ఫ్లెక్సీలతో అలంకరించి, డీజే సౌండ్లు, విజ్జన్న గీతాలు, భారీ కేక్తో సందడి నెలకొల్పారు. వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్ విజయరమణారావుకు అభిమానులు, కార్యకర్తలు ఘన



స్వాగతం పలికారు. గజమాలలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

200 మందికి పైగా రక్తదానం :
జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయరమణారావు సందర్శించారు. ఈ శిబిరంలో 200 మందికి పైగా అభిమానులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, వారిని అభినందించి అభినందన పూర్వకంగా కరచాలనం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు గజమాలతో విజయరమణారావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొనగా, మున్సిపల్ పాలకవర్గం శుభాకాంక్షలు తెలిపింది. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, కల్లేపల్లి జానీ, భాస్కర్రెడ్డి, మురళీధర్రావు, కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్రావు, పట్టణ అధ్యక్షుడు దన్నాయక దామోదర్రావు, సాయిరీ మహేందర్, ముత్యాల రవీందర్, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, కందుకూరి ప్రకాష్రావు, మండలంలోని సర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు..ఘనంగా వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

ప్రజా వాయిస్, హాలియా:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భాగంగా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఎస్టీ కాలనీలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్డుకు చెందిన ధనావత్ దేవి, రవి నాయక్ దంపతుల నివాసంలో నిర్వహించిన ఈ వేడుకలకు హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 11వ వార్డు కౌన్సిలర్ దేవావత్ ప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దీపావళి పండుగ విశిష్టతను వివరించారు. దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి కరుణాకర్, వార్డు పెద్దలు పిల్లి



ఆంజనేయులు, సంద్ర వెంకటయ్య, గొర్ల ఈదయ్య, రావుల సాలయ్య, కూన్రెడ్డి సైదిరెడ్డి, కురవిడత వెంకటయ్య, కోట గంగరాజు, జగన్, పవన్ నాయక్, రాము నాయక్ తదితరులతో పాటు మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అందరూ కలిసి దీపావళి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

డీసీసీ కార్యాలయంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసిన డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ

ప్రజావాయిస్/జనగామ
ఆదివారం జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రతి ఆదివారం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించాలని డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకుల పిలుపు

ప్రజా వాయిస్ మంథని

పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంథని డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డివిజన్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు అప్పాల పోషమల్లు, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, ఎడ్ల కృష్ణయ్య మాట్లాడుతూ.. మంథని డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని అంబేద్కర్ సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు తగరం శంకర్‌లాల్, బీసీ సంఘం నాయకుడు ఆకుల రాజబాబు, దాసరి ధర్మేందర్, కన్నూరి బాపు, కోటేష్, గడ్డం లక్ష్మీనారాయణ, జంజర్ల చిన్నగట్టయ్య, జంజర్ల మల్లేశం, పంతకాని గట్టయ్య, మాదాసు విజయ్, జంజర్ల చిన్న మల్లయ్య, ఆర్ల లింగయ్య, జంజర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు!

చీకట్లను తొలగించి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలని పిలుపు

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపాల పండుగ జరుపుకోవాలి

నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి

ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి

ప్రజా వాయిస్/జనగామ జిల్లా



దీపావళి పండుగను పురస్కరించుకొని జనగామ నియోజకవర్గ ప్రజలందరికీ జనగామ శాసనసభ్యుల డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హృదయపూర్వక దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం (నవంబర్ 08, 2026) ఆయన ఒక ప్రత్యేక ప్రకటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. చెడుపై మంచి, చీకటి పై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ దీపావళి పండుగ, నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త ఆశలను, సానుకూల ఆలోచనలను, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ఈ పండుగ వెలుగులు ప్రతి ఇంటా వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నిండాలని ఆయన కోరుకున్నారు.

సహోదరభావం పెంపొందాలి:

కుటుంబ సభ్యుల మధ్య, సమాజంలో మనుషుల మధ్య ప్రేమానురాగాలు, సమైక్యత మరియు సోదరభావం మరింత పెంపొందాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జనగామ నియోజకవర్గం అభివృద్ధి బాటలో మరింత వేగంగా ముందుకు సాగాలని, ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరి ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన మరోసారి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

భాజపా పట్టణ ప్రధాన కార్యదర్శిగా సురేష్ పూరి నియామకం

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తా..

ఎన్నికైన ప్రధాన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు..

ప్రజా వాయిస్ జహీరాబాద్:



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా సురేష్ పూరి నియమితులైయ్యారు. నూతనంగా నియమితులైన కార్యదర్శి నాపైన నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించిన భాజపా పార్టీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్, అలాగే మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్,జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్, గొల్ల భాస్కర్, బిజెపి నియోజకవర్గ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే బిజెపి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతు , ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని నూతన కార్యదర్శి సురేష్ పూరి పేర్కొన్నారు..

ఎస్టీ కమిషన్ ఏర్పాటుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

కమిషన్ చైర్మన్‌డసభ్యులుగా ఆదివాసీలనే నియమించాలి

పూనేం సందీప్ కుమార్ తుడుందెబ్బ మండల అధ్యక్షుడు

ప్రజా వాయిస్,కొత్తగూడ

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం మరియు సంక్షేమం లక్ష్యంగా ప్రత్యేక ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందేబ్బ) కొత్తగూడ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ హృదయపూర్వకంగా స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనుల చిరకాల ఆకాంక్షను గుర్తించి సానుకూలంగా స్పందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి కి మరియు రాష్ట్ర మంత్రిమండలికి ఆదివాసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆదివాసీలకే ప్రాధాన్యం ఇవ్వాలి

నూతనంగా ఏర్పాటు చేయబోయే ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యుల పదవుల్లో ఆదివాసీ సమాజం పై పూర్తి అవగాహనా ఉన్న ఆదివాసీ విద్యావంతులు మేధావులు న్యాయ నిపుణులు సామజిక ఆదివాసీ ఉద్యమ నాయకులకు ప్రాధాన్యత ఇచ్చి కమిషన్ చైర్మన్ ఉ సభ్యులు గ నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారానికి మార్గం

రాష్ట్రంలోని ఆదివాసీ, గిరిజన సమాజం ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూమి, విద్య, ఉద్యోగ, వైద్య సదుపాయాలు, పోడు భూముల సమస్యలు, అటవీ హక్కుల చట్టం (ఫ్ ఆర్ ఎ) మరియు రాజ్యాంగపరమైన సంక్షేమ పథకాల అమలులోని లోపాలను సరిదిద్దడానికి ఈ కమిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



బాధితులకు త్వరితగతిన న్యాయం

గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలు, హక్కుల ఉల్లంఘనలు మరియు వివక్షపై ఈ కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించి బాధితులకు తక్షణ న్యాయం అందించేలా కీలక పాత్ర పోషించాలన్నారు.

చట్టబద్ధమైన అధికారాలు కల్పించాలి

ఎస్టీ కమిషన్‌కు పూర్తిస్థాయి చట్టబద్ధమైన అధికారాలు, స్వతంత్ర ప్రతిపత్తితో పాటు అవసరమైన సిబ్బంది, తగిన నిధులను కేటాయించి శక్తివంతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరారుగిరిజనుల సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణ దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైనదని, కమిషన్ ద్వారా ప్రతి ఆదివాసీ గ్రామానికి న్యాయం అందాలని పూనేం సందీప్ కుమార్ పేర్కొన్నారు.

పీడిత ప్రజల కోసం విప్లవద్యమంలో నెత్తురో డిచిన వీరులకు జోహార్లు

నూతన సమాజ మార్పుకుకమ్యూనిజమే సరైన మార్గం

కామ్రేడ్ పాలడుగుకృష్ణ స్మారక బహిరంగ సభ

కార్మిక, కర్షక, రైతు కూలీనిరుద్యోగ,విద్యార్థి వ్యతిరేక విధానాలనుమా నుకోవాలి

రాబోయే కాలంలో విప్లవ పార్టీలు ఏకమై ప్రజా పోరాటాలకు సిద్ధమవుతాం

కే గోవర్ధన్,సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు

ప్రజా వాయిస్,కొత్తగూడ

లోని స్థానిక సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనం ఆవరణం ముందు జరిగిన పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభ కామ్రేడ్ ఇడంపాక శ్రీశైలం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.సభకు ముందు కొత్తగూడ పురవీధులలో భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించి అమరవీరుల స్తూపాలపై జెండా ఆవిష్కరణ చేసి భారత విప్లవోద్యమంలో అమరులైన అమరవీరు ల కు రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది.ఈ యొక్క బహిరంగ సభకు ముఖ్య వక్తగా విచ్చేసిన కామ్రేడ్ కే గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ నేడు దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విచ్చలవిడిగా వ్యవహరిస్తూ దేశ సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతూ కార్మిక, కర్షక, రైతు కూలీ నిరుద్యోగ,విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కోట్ల సంఖ్యలో ఓట్లను తగ్గిస్తూ హిందూ పాసింజం పేరు చెప్పుకొని మరోమారు అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వం పై ప్రశ్నించిన ప్రతి వారిని నిర్బంధిస్తూ ది మాజీ నక్సలైట్ల పేరుతో ముద్రలు వేస్తున్న పరిస్థితులను చూసి నేడు విద్యార్థి యువకులు జంజీ ఉద్యమాలను దేశవ్యాప్తంగా చేస్తున్నారని వారు అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మూసీ నది సుందరీకరణతో వేల కోట్లు



ఖర్చు చేస్తూ విద్య వైద్యం తదితర ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వాలపై ప్రజలు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమాలలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ యొక్క సభలో మండల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, గవిని ఐలయ్య, అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేమెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాల్గొని మాట్లాడుతూ భారత విప్లవ ఉద్యమంలో భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం కొనసాగిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో అనేకమంది విప్లవ వీరులు అమరులు కావడం జరిగిందని వారందరూ కూడా దోపిడీ అసమానతలు లేని నూతన సమాజం కొరకు అమరులయ్యారని వారు అన్నారు ఇప్పటికైనా ఎప్పటికైనా బడుగు జీవుల బ్రతుకు మార్పుకు కమ్యూని నిజమే సరైన మార్గమని వారు అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కామ్రేడ్ సూర్యం, పుల్లన్న, బూర్క వెంకటయ్య, బండి కోటేశ్వరరావు, ఎలకంటి రాజేందర్, బోసగిరి మధు, రాజమల్లు, బుచ్చి రాములు, మాజీ జెడ్పిటిసి సువర్ణపాక పుల్లక్క, నర్సక్క, నిర్మల, గజ్జి సోమయ్య, తాళ్ల పెళ్లి ప్రభాకర్, పూర్ణ చందర్, తదితరులు పాల్గొన్నారు.

మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి..

బయ్యారం మండలంలో 265 ఇందిరమ్మ ఇళ్లలో పండుగ వెలుగులు.

సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల ఇళ్లలో ఆనందోత్సాహాలు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళిసంబరాలు..

పలు గ్రామాల్లో పాల్గొన్న సర్పంచులు, ప్రజాప్రతినిధులు..

విజయవంతంగా నిర్వహించిన అధికారులు..

ప్రజా వాయిస్, బయ్యారం..

పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా దీపావళి పండుగను లబ్ధిదారుల ఇళ్లలో మరింత ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన “మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి” కార్యక్రమాన్ని బయ్యారం మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.మండలంలో నిర్మాణాలు పూర్తయిన 265 ఇందిరమ్మ ఇళ్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూసిన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత గూడు సమకూరడం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది. ఈ నేపథ్యంలో దీపావళి పండుగ రోజున తమ సొంతింటిలో దీపాలు వెలిగించుకోవడం లబ్ధిదారుల్లో ప్రత్యేక ఆనందాన్ని నింపింది.మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహాల్లో దీపాలు వెలిగించి పండుగ వేడుకల్లో భాగస్వాములయ్యారు. పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా చేపట్టిన ఈ కార్యక్రమం లబ్ధిదారుల కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరినప్పుడు వారి జీవితాల్లో ఎలాంటి మార్పు వస్తుందో ఇందిరమ్మ ఇళ్ల పథకం మరోసారి



చాటిచెప్పింది. సొంతింటి గడప వద్ద దీపావళి దీపాలు వెలిగించుకున్న లబ్ధిదారుల ఆనందం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండలవ్యాప్తంగా సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో ఘనంగా దండారి ఉత్సవాల సందడి!

సంప్రదాయ నృత్యాలు, వేషధారణలతో అలరించిన వివిధ గ్రామాల ఆదివాసీ మహిళామణులు

ఎమ్మెల్యే ఇంట్లో పండుగ వాతావరణం - గిరిజన ఐక్యత, సంస్కృతి పరిరక్షణకు పండుగలే ప్రతీక

తరతరాల గిరిజన ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించాలని పిలుపు

ప్రజా వాయిస్, / బోథ్ నియోజకవర్గం

బోథ్ నియోజకవర్గంలో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దండారి ఉత్సవాలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో దండారి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆదివాసీ మహిళలు ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని తమదైన ప్రత్యేక వేషధారణలు, సంప్రదాయ పాటలు మరియు లయబద్ధమైన నృత్యాలతో అలరించారు. మహిళామణుల ఉత్సాహభరిత ప్రదర్శనలతో ఎమ్మెల్యే నివాసంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.ఆదివాసీల జీవన విధానంలో విశిష్ట స్థానం ఉన్న దండారి మరియు గుస్సాడి ఉత్సవాలు సమాజ ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార వ్యవహారాలను, కళారూపాలను కాపాడుకుంటూ



భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గిరిజన సంస్కృతీ సంపదను ప్రతిబింబించే ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గిరిజన పెద్దలు మరియు మహిళలు విశేషంగా పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటాం

రాష్ట్రమంత్రి వివేక్ వెంకటస్వామి

చిన్నకంజర్లలో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు



పటాన్ చెరువు ప్రజావాయిస్

తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజాపాలన ప్రభుత్వం పెధలసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుధని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు ఆదివారం నాడు పటాన్చెరు మండలం పరిధిలోని చిన్నాకంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇంటిలో దీపావళి సభరాలను ఇందిర్రమ్మ ఇంటి కుటంబ సభ్యులతో కలిసి జరుపుకున్నారు అనంతరం పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత పదిసంవత్సరాల బిఆర్ఎస్ పరి పాలనలో పేద ప్రజలకోసం చేసింది ఏం లేదన్నారు ప్రజలకు ఇచిన్న హామీలు నెరర్చలెదాన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత ప్రజప్రభుత్వం లో పేదల కోసంఅనేక సంక్షేమ కార్యక్రమలతో రెండున్నర సంవత్సరాలనుండి రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు మరో రెండు సంవత్సరాలకాలంలో మరో రెండు లక్షల ఇందిర్రమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి పేదలకు అందచేస్తామన్నారు కెసిఆర్ ప్రభుత్వ హాయంలో దోచుకోవడం దాచుకోవడం సరిపోయిందని ఎన్నికల సమయంలో పేదలకు ఎన్నెన్నో హామీలు ఇచ్చారని వాటిని ప్రజలు ఎవ్వరు నమ్మలేదని అందుకే వారిని తెలంగాణ రాష్ట్రంలో చిత్తుగా ఓడించారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేద కుటుంబాల్లో వారి కళ్ళల్లో ఆనందం చూస్తుంటే సంతోషమేస్తుందన్నారు వర్షాకాలం వచ్చిందంటే పేదల పరిస్థితి అగమ్య గోచరంగా ఉండేదని కనీసం ఉండటానికి గూడు కూడా లేకుండా పోయిందన్నారు కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి బతుకులు వెలుగు జిమ్ములు విరాజిల్లుతున్నాయన్నారు రానున్న రెండున్నర సంవత్సర కాలంలో మరింత మంది పేదలకు వారి సందెటికలను నిజం చేస్తామన్నారు గ్రామ అభివృద్ధి పైన కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు అనంతరం పటాన్చెరువు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేసి తీరుతామని ప్రజలు ఎవ్వరు అధైర్య పడద్దని ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ప్రజలకు ఎలాంటి సమయంలోనైనా వారి సాధక బాధకాలు విని వారి మంచి చెడులు చూడడమే లక్ష్యంగా వారిని ఉన్నత స్థాయిలో నిలిపేందుకు సంతెంటికలను నిజం చేస్తున్నామన్నారు కార్యకర్తలు కూడా ఎవరు అధైర్య పడద్దని మళ్ళీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా కార్యకర్తలు ఉద్దేశించి అన్నారు ఈ కార్యక్రమంలో అమీన్పూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ సదానందం ఇంద్రేశం మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా రాష్ట్ర సీఎం జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేసుకున్న పార్టీ శ్రేణులు అభిమానులు..

సీఎం జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహణ..

పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఉజ్వల్ రెడ్డి,

మున్సిపల్ చైర్మన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు..

ప్రజా వాయిస్ జహీరాబాద్:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆయురారోగ్యాలతో, సంతోషంగా నిండు నూరేళ్లు జీవిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా వివిధ వార్డుల కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, అభిమానులు కార్యకర్తలు మరియు యువజన, ఎన్ఎస్ యుఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

నిరంతరం ప్రజల కోసంశ్రమిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

నిండునూరేళ్లుఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి

అత్యంత వైభవంగా సీఎం జన్మదిన వేడుకలు

మండల కాంగ్రెస్ నాయకులు



ప్రజా వాయిస్,కొత్తగూడ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించారు.యువజన విభాగం (యూత్ కమిటీ) అధ్యక్షులు చొప్పరి కుమార్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.?ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోత్ రూపుసింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆయన ఘనంగా కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి బానోత్ రూపుసింగ్ మాట్లాడుతూ.ప్రజా సంక్షేమ పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 57 వ పుట్టినరోజు సందర్భంగా సమర్థవంతమైన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు దూసుకుపోతోందని కొనియాడారు.నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్రానికి మరిన్ని సేవలు అందించేలా భగవంతుని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.యూత్ కమిటీకి అభినందనలు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన యూత్ కమిటీ అధ్యక్షులు చొప్పరి కుమార్ మరియు వారి బృందాన్ని ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షులు చొప్పరి కుమార్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసం పని చేస్తామని అన్నారు. అనంతరం ఒకరికొకరు తీపి తినిపించుకుంటూ జై కాంగ్రెస్, జై రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, రూరల్ దేవాల్ప్ మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి, మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్,బిట్ల శ్రీనివాస్, మండల నాయకులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు సర్పంచ్ లు,పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయకులు పార్టీ కార్యకర్తలు అందరు పాల్గొన్నారు



ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంట్లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దీపావళి సంబరాలు..

పేదల ఇంట్లో పండుగ వెలుగులు నింపిన ప్రజాప్రతినిధి..

ఇందిరమ్మ లబ్ధిదారులకు నూతన వస్త్రాల పంపిణీ..

లబ్ధిదారుల కుటుంబంతో కలిసి క్రాకర్స్ కాల్చి, స్వీట్లు పంచుకుంటూ దీపావళి వేడుకలు..

ఇందిరమ్మ ఇంట్లోనే సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి..



ప్రజా వాయిస్/పాలకుర్తి

పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న ప్రజా ప్రభుత్వం.. వారి సంతోషాల్లోనూ భాగస్వామిగా నిలుస్తోందని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలోని ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే, వారితో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొని ఆత్మీయతను చాటుకున్నారు.పాలకుర్తి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కమ్మగాని స్వాతి–శోభన్ బాబు దంపతుల ఇంటికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా దీపావళి పండుగను పురస్కరించుకొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేసి, వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.అనంతరం కమ్మగాని స్వాతి–శోభన్ బాబు కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే క్రాకర్స్ కాల్చి, స్వీట్లు పంచుకుంటూ దీపావళి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. సాధారణంగా ప్రజాప్రతినిధులు తమ కార్యాలయాలు, నివాసాల్లో పండుగలు జరుపుకునే సంప్రదాయానికి భిన్నంగా.. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబం మధ్యకు వెళ్లి వారితో కలిసి పండుగ జరుపుకోవడం ప్రత్యేకతగా నిలిచింది. ఎమ్మెల్యే తమ ఇంటికి వచ్చి నూతన వస్త్రాలు అందజేసి, తమతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనడంతో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తున్నామని తెలిపారు. పేదల ఇళ్లలో పండుగలు జరగాలి, వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలి అన్నదే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాలతో కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

దీపావళి సంబరాల అనంతరం అదే ఇందిరమ్మ ఇంట్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పేదల సంక్షేమం, మహిళా సాధికారత, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంట్లోనే జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.ఒకవైపు దీపావళి పండుగ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి, వారి కుటుంబంతో కలిసి పండుగ సంబరాలు జరుపుకోవడం.. మరోవైపు అదే ఇంట్లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను నిర్వహించడం ద్వారా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేద కుటుంబాల పట్ల తనకున్న ఆప్యాయతను, ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు.పేదల ఇంట్లో దీపావళి వెలుగులు.. ఇందిరమ్మ లబ్ధిదారుల మధ్య ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.. ఇలా ప్రజల మధ్య, పేద కుటుంబాల సంతోషాల్లో భాగస్వామిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జరుపుకున్న ఈ వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి

పటాన్ చెరువు ప్రజావాయిస్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ముత్తంగి డివిజన్ పార్టీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు షాపురం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ పుట్టిన రోజు వేడుకల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు షాపూర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని రాబోవు రెండున్నర సంవత్సర కాలంలో గ్రామాలను మరింత అభివృద్ధి పరిశీలకు కృషి చేస్తున్నామని అన్నారు ప్రతి నిరుపేద కుటుంబాల్లో వెలుగులు విరాజిల్లాలని దీపావళి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ఎల్లప్పుడు ముందుండి మరిన్ని విజయాలు భగవంతుడు కల్పించాలని ప్రజాసేవలో ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు అవసరమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలను రాబోవు కాలంలో చేపట్టి ప్రజా ఆశీర్వాదంతో రాష్ట్రంలో అధికారులకు ఇస్తామన్నారు కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు



నిజాంనగర్ గ్రామపంచాయతీలో ఘనంగా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు

ప్రజా వాయిస్/డిండి

డిండి మండలంలోని నిజాంనగర్ గ్రామపంచాయతీలో ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల వద్ద 'ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' పేరుతో పండుగ వేడుకల ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఇంటికల నిజం అయిందని అన్నారు.దీపావళి పండుగ విశిష్టతను తెలియజేస్తూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు ఇంజమూరి ఎల్లమ్మఎల్లయ్య మరియు ఇంజమూరి ఎలీనవిశ్వనాథం మాట్లాడుతూ ఇల్లు మంజూరు చేసి కట్టుకోవడానికి అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే బాలు నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్,ఉపసర్పంచ్ నల్లవెల్లి వెంకటయ్య,పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు,వార్డు సభ్యులు ఇంజమూరి విశ్వనాథం,ఏర్పుల శ్రీరాములు,ఇంజమూరి వెంకటమ్మ,భూతం వెంకటమ్మ,యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి వింజమూరి సత్యనారయణ, కాంగ్రెస్ పార్టీ బి.ఎల్.ఎ మాదాసు సురేష్,ఇంజమూరి ఎల్లయ్య, రాజు, అనిల్, పర్వతాలు, నారయ్య,సైదులు, శివ, అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామపంచాయతీ ప్రతినిధులు పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడం జరిగింది.గ్రామ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయవంతంగా జరుపుకున్నారు.



జాతీయ రైతు మహాసభలను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ..

ప్రజా వాయిస్/ నల్గొండ క్రైమ్:

పీఏ పల్లి మండలం ఆజ్మాపురం గ్రామం నుండి మల్లాపురం ఎర్రగుంట తండా నేనవత్ తండా దుగ్యాల పీఏ పల్లి మండల కేంద్రంలో బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ రైతన్న సాయుధ పోరాట స్ఫూర్తితో నల్లగొండ పట్టణములు ఈనెల 15 గొప్ప బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ బహిరంగ సభకు లక్షలాదిమంది ప్రజలు, రైతులు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతంగం తీవ్ర సంక్షోభానికి ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు. ఈ యొక్క మహాసభలలో రైతుల సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో పరిష్కారం కొరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య, రైత్సంగం నాయకులు వస్కుల రామానుజులు, చిరంజీవి, దేవయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.....



ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

చలమల్ల కృష్ణారెడ్డి అభిమానులు వృద్ధులకు పండ్ల పంపిణీ

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల కృష్ణ రెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు సాగిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గం లో చలమల్ల కృష్ణ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్బర్ అలీ,రాసమళ్ల యాదయ్య, చిలువేరు నర్సింహ్మ, చెక్క నర్సింహ్మ,బైకని నరేందర్ యాదవ్,అంతటి స్వామి గౌడ్,చిలువేరు కృష్ణ,మినుగు గోపాలు,చిలువేరు జున్ను, నేరేడు నరసింహ,గుండమల్ల బాలకృష్ణ,బద్దుల పెద్ద పెంటయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

ప్రజావాయిస్/కోట్‌పల్లి:

కోట్‌పల్లి మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన కొత్తకాపు రాములమ్మ అకాల మరణం చెందడంతో గ్రామ సర్పంచ్ దొడ్డల చంద్రకళ వెంకటేష్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,100 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.గ్రామ పెద్దలు,యువకులు ఉన్నారు.



జువ్వాడి భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసిన కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్

ప్రజా వాయిస్, కోరుట్ల:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. వేడుకల్లో భాగంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి తిరుమల గంగాధర్ కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఇటిక్యాల వృద్ధాశ్రమంలో నిరుపేద వృద్ధులకు నిత్యావసర సరుకులు, బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తిరుమల గంగాధర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్ఛార్జి, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావుల నాయకత్వంలో కోరుట్ల పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక కౌన్సిలర్లు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గుస్సాడి వేడుకల్లో సోయం బాపూరావు: సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సంబరాలు

భీంపూర్‌లో దండారీ నృత్యాలు తిలకించి కళాకారులను ఉత్సాహపరిచిన సోయం బాపూరావు

గుస్సాడీలతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహణ

ఆదివాసీ సంస్కృతి పరిరక్షణకు, షెడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు

ప్రజా వాయిస్,/ ఆదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన గుస్సాడి, దండారీ వేడుకల్లో మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు ఆదివాసీ గిరిజనులు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గుస్సాడి కళాకారులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గుస్సాడి, దండారీ నృత్యాలు ఆదివాసీల ప్రత్యేక సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని కొనియాడారు. ఆదివాసీ యువత ఉన్నత చదువులపై దృష్టిసారించి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గిరిజన సంస్కృతికి అండగా నిలుస్తూ వేడుకల షెడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సాజిద్ ఖాన్, అడ్డి భోజరెడ్డి, గంద్రత్ సుజాత, మండల అధ్యక్షుడు సుదర్శన్, హన్ను పటేల్ మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

సుజిత్ రావు నివాసంలో కేక్ కట్ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

ప్రజా వాయిస్, మల్లాపూర్:

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలను టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఖతుబోదీన్ పాషా, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు బైండ్ల శ్రీకాంత్, కార్యదర్శి ఎండి జాఫర్, మాజీ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, ఉపసర్పంచ్ ఇప్పపల్లి గణేష్, నాయకులు కల్లెడ గంగాధర్, మొగిలి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

యావపూర్‌లో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు.. లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత

ప్రజా వాయిస్ / బొమ్మలరామారం:

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం యావపూర్ గ్రామంలో సర్పంచ్ తార రాజు నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు మాడవత్ అనిత నూతన గృహంలో గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ సభ్యులకు పట్టుబట్టలు, స్వీట్లు, టపాకాయలు అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంట్లో ఇందిరమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన ధనావత్ కొమ్లీ, పంగోత్ స్వాతిలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర సత్యనారాయణ తహసీల్దార్ రాధ, ఎంపీడీవో శ్యామల , సింగిల్ విండో చైర్మన్ సింగిర్తి మల్లేశం, , శ్రీరామ్ నాయక్, రాజేష్ పైలెట్ , సుంచు యాదగిరి ,మైలారం సుదర్శన్, కూకుట్ల ఈశ్వర్ యాదవ్, జంగారెడ్డి, మర్రి భగవంత రెడ్డి, ఆగం రెడ్డి ,నాగరాజ్, శ్రీకాంత్ , మండల మహిళా అధ్యక్షురాలు కళ , కవిత , సునీత ,తదితరులతో పాటు పలువురు సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా వాయిస్/అడ్డగూడూరు:

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పనికెర రజిత- సూర్యకుమార్,ఊడుగు రామనర్సమ్మ- యాదగిరి, దప్పు స్వరూప- వెంకన్న ఇళ్లలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ నాయకులు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించి, దీపాలు వెలిగించి లబ్ధిదారులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మనగోటి జోజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చిత్తలూరి సోమనారాయణ ఆయా గ్రామాల సర్పంచులు రాచకొండ రమేష్, ముక్కాముల శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు పూలపల్లి సోమిరెడ్డి, కడారి రమేష్ బొమ్మగాని లక్ష్మయ్య, బాలెంల సురేష్, శీలం వెంకన్న, చేడే మహేందర్, నాగులపల్లి రమేష్, చిత్తలూరి రవీందర్, పూలపల్లి రాజశేఖర్ రెడ్డి, మహేందర్, మందుల వెంకటేష్, మేకల పవన్, కూటికంటి రమేష్, కోక ఉమేష్, మందుల సోమన్న, ఊడుగు మల్లేష్ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చీకటిని తొలగించి.. జీవితాల్లో వెలుగులు నింపే దీపావళి

సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా దీపావళి లక్ష్మీ పూజలు

జిన్నారం ప్రజావాయిస్

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, చీకట్లను తొలగించి.. జీవితాల్లో వెలుగులు నింపాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు దేవేందర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

జానకినగర్‌లో వైభవంగా కాళికాదేవి అమ్మవారి ఊరేగింపు

ప్రజా వాయిస్, చిలుకూరు, నవంబర్ 08 :



మండల పరిధిలోని జానకినగర్ గ్రామంలో కాళికాదేవి జాతర సందర్భంగా అమ్మవారి ఊరేగింపు కన్నులపండువగా నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు బట్టు వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారు బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలు, వివిధ వేషధారణల నడుమ అమ్మవారి ఊరేగింపు గ్రామంలోని వీధివీధినా వైభవంగా సాగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మంగళహారతులు ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు పొందుతూ భక్తిని చాటుకున్నారు. జాతర వేడుకలతో జానకినగర్ గ్రామం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

వారి శ్రమకు గుర్తింపుగా దీపావళి కానుకలు

భవానీ కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ చొరవ

ప్రజావాయిస్,రాజేంద్రనగర్:

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో,పరిసరాల పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని భవానీ కాలనీ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కొనియాడారు.నిత్యం ప్రజల కోసం శ్రమిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సేవలను గుర్తిస్తూ దీపావళి పండుగ సందర్భంగా వారికి ప్రత్యేక కానుకలు అందజేశారు.రాజేంద్రనగర్ సర్కిల్, బండ్లగూడ జాగీర్ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అసోసియేషన్ నూతన కమిటీ ఆధ్వర్యంలో నూతన దుస్తులు,స్వీట్లు పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు కాలనీవాసులు పాల్గొని కార్మికులతో పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా



అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ..ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని,ఆ బాధ్యతను పారిశుద్ధ్య కార్మికులు ఎంతో నిబద్ధతతో నిర్వహిస్తున్నారని అన్నారు.ఎండ,వాన, పండుగలు అనే తేడా లేకుండా తమ విధులకు హాజరవుతూ ప్రజారోగ్యానికి అండగా నిలుస్తున్న వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.సమాజం కోసం నిరంతరం శ్రమించే కార్మికుల కష్టాన్ని గుర్తించి, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు.వారి సేవలకు కృతజ్ఞతగా,పండుగ సంతోషాన్ని వారితో పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ కానుకలు అందజేసినట్లు వెల్లడించారు.కాలనీ అభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలకు తమ అసోసియేషన్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నూతన అధ్యక్షుడు అశోక్ కుమార్ డి.ఉపాధ్యక్షుడు కె.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రావు, సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య,కోశాధికారి రాజశేఖర్,మహిళా ప్రతినిధి అర్చన,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు,కాలనీవాసులు శ్రీనివాస్,వెంకటేశ్వరరావు, మానస,రేఖ,మాధవి, మహేష్,మాధురి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

తొగుట మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

వెంకట్రావుపేటలో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

ప్రజా వాయిస్ దుబ్బాక / తొగుట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం తొగుట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు



భరోసా, రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నామని వివరించారు.అలాగే విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం నిర్వహణ

అనంతరం వెంకట్రావుపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇంట్లో మా దీపావళి' కార్యక్రమాన్ని బండారు కళా యాదగౌడ్, కల్లెపు మీనా రాజు కుటుంబాలతో కలిసి నిర్వహించిన వేడుకల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఇందిరమ్మ ఇంట్లో దీపం వెలిగించి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్న పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవంతో కూడిన గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి(అమర్), వైస్ చైర్మన్ కొంగరి నర్సింలు,తొగుట మండల పార్టీ అధ్యక్షులు పంది రాజు, ఉపాధ్యక్షులు చిక్కుడు ఉప్పలయ్య, మజ్జిగ వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అమర్, సర్పంచ్ లు పాగాల శోభ కొండల్ రెడ్డి, రామపురం రమేష్,గొడుగు జయమ్మ నర్సింలు, డైరెక్టర్ రాములు, సత్తయ్య, నరసింహారెడ్డి, ప్రవీణ్, ఆన్సర్, స్వామి, సంతోష్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కూచి మహిపాల్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు..

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల వద్ద కాంగ్రెస్ నాయకుల సంబరాలు

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

యువజన కాంగ్రెస్ నాయకుడు ఎర్రోళ్ల చైతన్య కుమార్

ప్రజా వాయిస్ ఎల్కతుర్తి

ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన పూర్తయిన సందర్భంగా ఎల్కతుర్తి మండలంలోని కోతుల నడుమ గ్రామంలో లబ్ధిదారుల ఇళ్ల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్రోళ్ల చైతన్య కుమార్ మాట్లాడుతూ, ప్రజల కష్టాలు అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈనెల 19 వ తేదీన సిద్దిపేట జిల్లా వేదికగా నిర్వహించనున్న ప్రజా పాలన విజయోత్సవ భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతల మీదగా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా కల్పించే నూతన పథకాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే రెండో విడతలో మరి కొంతమంది అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. చేయూత పథకం కింద ఒంటరి మహిళలు దివ్యాంగులకు పెన్షన్లు మంజూరు చేసే ప్రక్రియను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సంక్షేమమే ద్వేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే



లక్ష్యమని చైతన్య కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు!

కొడకండ్ల మండల కేంద్రంలో లబ్ధిదారుల సంబరాలు..

పాల్గొన్న సర్పంచ్ దూలం మమతా సతీష్ గౌడ్

పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నూతన గృహాలలో ఘనంగా దీపాల పండుగ జరుపుకున్న ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు



ప్రజా వాయిస్/కొడకండ్ల

జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలను లబ్ధిదారులు అత్యంత సంతోషంగా, వైభవంగా జరుపుకున్నారు. నూతనంగా నిర్మించుకున్న తమ సొంత ఇళ్లలో దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమతా సతీష్ గౌడ్, మండల పరిషత్ అధికారి (ఫ్రీూ) వెంకటేష్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ దూలం మమతా సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , స్థానిక పాలకుర్తి శాసనసభ్యురాలు (మీూా) మామిడాల యశస్విని రూన్సీ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విజయవంతంగా పూర్తయిందని సంతోషం వ్యక్తం చేశారు. నిరుపేదల ముఖాల్లో ఈ పండుగ వేళ ఆనందం చూడటం ఎంతో గర్వంగా ఉందన్నారు.

తరలివచ్చిన ప్రజాప్రతినిధులు:

సొంత గృహాలు లభించిన ఆనందంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పండుగ వెలుగుల మధ్య ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధి దారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.





పెద్ద మాలే బోరిగాంలో నూతన అంగన్వాడీ భవనం ప్రారంభించిన డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్

మాజీ ఎంపీ సోయం బాపూరావుతో కలిసి రిబ్బన్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు

ఏజెన్సీ, గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనే ధీమా

చిన్నారులకు పౌష్టికాహారం, గర్భిణులకు మెరుగైన సేవల కోసం మోడల్ అంగన్వాడీల నిర్మాణం

పజా వాయిస్, /ఆదిలాబాద్

ఆదిలాబాద్ రూరల్ మండలం పెద్ద మాలే బోరిగాం గ్రామపంచాయతీ పరిధిలోని కేబీ కాలనీలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డిలతో కలిసి ఆయన ఈ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ... ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ, గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రోడ్లు మరియు పక్కా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు గర్భిణులు, బాలింతల ఆరోగ్య భద్రతకు మెరుగైన సేవలు అందుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు వెంకట యాదవ్, నాయకులు సుధాకర్ గౌడ్, సెడమకే ఆనందరావు, దౌలత్రావు తదితరులు పాల్గొన్నారు.



నేరడిగొండలో వైభవంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులు

నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని నాయకుల ఆకాంక్ష

బోథ్ బ్లాక్ కాంగ్రెస్, మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ప్రజా వాయిస్, / బోథ్ నియోజకవర్గం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నేరడిగొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఎలేటి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకల్లో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని, ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి ప్రపుల్ చందర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ ఆడే వసంత్ రావు, సెక్రెటరీ రమేష్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సురేష్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఖాజాభాయ్, అధికార ప్రతినిధి పాల శంకర్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, అంజయ్య, సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేత

ప్రజా వాయిస్/అడ్డగూడూరు:

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని డీ.రేపాక గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ సూరారం సుధీర్ కుమార్ ఇటీవల మృతి చెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ ముక్కాముల శ్రీకాంత్ మరియు వార్డు సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.